




తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

నల్లగొండ - సూర్యాపేట
యాదాద్రి భువనగిరి

NALGONDA-SURYAPET
YADADRI BHUVANAGIRI

శుక్రవారం, 18 అక్టోబర్ 2024


ప్రేమ అనురాగాలకు ప్రతీక లతీఫ్ షాప్

# ఉర్సు దర్గా..

- ప్రారంభమైన ఉర్సు ఉత్సవాలు
- నాలుగు రాష్ట్రాల నుండి భక్తుల రాక
- భక్తుల కొంగుబంగారంగా పేరుగాంచిన దర్గా

నలగొండు అక్టోబర్ 17 (

ప్రేమ అనురాగాలకు ప్రతీకగా నిలిచింది నల్లగొండ పట్టణంలోని సయ్యద్ హాజరత్ లతీఫ్ ఉల్లా ఖాద్రి దర్గా ..భక్తులకు కొంగు బంగారంగా పేరుగాంచింది. ఈ దర్గాకు సంబంధించిన ఉర్సు ఈ సంవత్సరం రానే వచ్చింది.

ఈనెల 17వ తేదీ నుండి 20వ తేదీ వరకు ఉత్సవాలను ఘనంగా నిర్వహించనున్నారు .నాలుగు రోజులపాటు నిర్వహించే ఈ ఉత్సవాలకు తెలంగాణలోని అన్ని జిల్లాల నుండి ఏ కాకుండా ఆంధ్రప్రదేశ్ ,కర్ణాటక, ఛత్తీస్గఢ్ రాష్ట్రాల నుండి భక్తులు రానున్నారు. భక్తుల కొంగుబంగారంగా పేరుగాంచిన ఈ దర్గా నల్గొండ పట్టణంలో నడిబొడ్డున గల గుట్టమీద ఉంది కనుక

మిగతా 2లో..



## కులమతాలకు అతీతంగా నిర్వహించే ఉత్సవాలకు ఎంతో ప్రాముఖ్యత

**త్వరలో 30 కోట్ల రూపాయల తో ఘాట్ రోడ్డు నిర్మాణం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి**

ప్రజా జోతి ప్రతినిధి /నల్గొండ

సయ్యద్ లతీఫ్ ఉల్లా షా ఖాద్రి ఉర్స్ ఉత్సవాలకు ఎంతో ప్రాముఖ్యత ఉందని రాష్ట్ర రోడ్లు,భవనాలు ,సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి అన్నారు.గురువారం నల్గొండ పట్టణంలోని క్లాక్ టవర్ వద్ద ఉన్న మదీనా మజీద్ నుండి ప్రారంభమైన సయ్యద్ లతీఫ్ ఉల్లా షా ఖాద్రి గంధం ఉత్సవంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ కష్టాలు ,ఆపదలో ఉన్నవారు మొక్కుకొని దర్శించుకునే సయ్యద్ లతీపుల్ల షా ఖాద్రి దర్గాకు ఎంతో ప్రాముఖ్యత ఉందని అన్నారు.వారం రోజులపాటు జరుగుతున్న సయ్యద్ లతీఫ్ ఉల్లా షా ఖాద్రి ఉర్స్ ఉత్సవాలలో లక్షలాది మంది భక్తులు పాల్గొంటారని అన్నారు.ఈ ఉర్స్, దర్గా భివృద్ధిలో భాగంగా గతంలో గుట్ట పైకి

మిగతా 2లో..

## క్రీడలతోనే అంతర్జాతీయ గుర్తింపు

**సీ ఎం కప్ -2024 ను టార్చ్ వెలిగించి ర్యాలీ ప్రారంభం.**

**జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్,జిల్లా ఎస్ పి సన్ ప్రీత్ సింగ్.**

సూర్యాపేట కలెక్టరేట్,అక్టోబర్ 17(ప్రజాజ్యోతి): క్రీడలతోనే అంతర్జాతీయ గుర్తింపు

మిగతా 2లో..



# యువత మత్తుపదార్థాలకు బానిస కావొద్దు

**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, జిల్లా కలెక్టర్.**

## సెల్ ఫోన్ ఆరోగ్యానికి చేటు.. ఆటలే ఆరోగ్యానికి తొలిమెట్టు



యాదాద్రి భువనగిరి అక్టోబర్ 17(ప్రజా జ్యోతి)

భువనగిరి కలెక్టర్ కార్యాలయ ప్రాంగణానికి చేరుకున్న సీఎం కప్ టర్చ్ ర్యాలీ ని ఉదయం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రారంభించారు.ఈ ర్యాలీ కలెక్టర్ కార్యాలయం నుండి భువనగిరి కోట వరకు నిర్వహించారు.ముందుగా కలెక్టర్ కార్యాలయం వద్ద కాగడ వెలిగించి జెండా ఊపి ఈ ర్యాలీ ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూపల్లెల నుంచి ప్రతిభ ఉన్న క్రీడాకారులను వెలికితీయడానికి సీఎం కప్ చక్కటి వేదిక అన్నారు.జిల్లాలోని మారుమూల ప్రాంతాల్లో ఉండే క్రీడాకారుల ప్రతిభను గుర్తించి వారిని రాష్ట్ర, జాతీయ, ప్రపంచ స్థాయి క్రీడాకారులుగా తీర్చిదిద్దే ప్రయత్నమే సీఎం కప్ ఉద్దేశమన్నారు.

రాష్ట్రంలోని యువత చెడు వ్యసనాలకు, మత్తు పదార్థాలకు బానిసలు కాకుండా, క్రీడల వైపు మొగ్గు చూపాలి అనే

మిగతా 2లో..

# పుకార్లు చికార్లు కొట్టిన వేళా..

- ఊరికి కీడొచ్చిందంటూ.... మూకుమ్మడిగా ఊరు వదిలిన జనం..!
- వరుస మరణాలతో గ్రామ పెద్దల నిర్ణయం... పాటించిన జనం
- సామూహిక వనభోజనాల పేరిట ఊరంతా ఖాళీ అయిన వైనం
- శెట్టిపాలెంలో వింత తంతు

**ఆధునిక ప్రపంచం విజ్ఞానంతో... గ్రహాంతర వాసం చేస్తుంది...కానీ మూడు రోడ్ల కూడలిలో నిమ్మకాయలు దాటలేని నిర్భాగ్యం మరోవైపు వుంది....యావత్ ప్రపంచం అరచేతిలో ఇమిడి పోయేలా... సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి శరవేగంగా కొనసాగుతుంది....కానీ ఇంకా పల్లెల్లో మూఢనమ్మకాల మూఢత్వం విడనాడటం లేదు... జాతీయ రహదారికి అత్యంత సమీపంలో ఉన్న గ్రామం అది.. చుట్టూ పరిశ్రమలు విస్తరించి ఉండగా వాడవాడకు ఎందరో విద్యావంతులు.. మరెందరో ఉద్యోగులు కలగలిసి ఉన్న గ్రామానికి కీడు వచ్చిందంటూ... ఊరు విడిచి వెళ్లిన వైనం...**

మిర్యాలగూడ, అక్టోబర్ 17,( ప్రజాజ్యోతి ):

ఏడాది కాలంగా వరుస మరణాలు చోటు చేసుకుంటున్నాయి. వయసు తీరిన వారు కొందరైతే.. మరికొందరు అనుకోని సంఘటనలు, రోడ్డు ప్రమాదాల బారిన పడి మృతి చెందిన వారు ఉన్నారు. ఏడాది కాలంలో 76 మంది మృతిచెందగా అందులో 32 మంది యువకులు, 21 మంది 50 ఏళ్ల లోపు వారు మరో 23 మంది వృద్ధులు ఉన్నారు. రోడ్డు ప్రమాదాలు, ఆత్మహత్య, ఆరోగ్య బారిన పడి యువకులు ప్రతినెల సగటున ముగ్గురిచొప్పున మృతి చెందిన నేపథ్యంలో గ్రామ పెద్దలు

మిగతా 3లో..



## ప్రేమ అనురాగాలకు ప్రతీక లతీఫ్ షాప్

# ఉర్సు దర్గా..

మొదటిపేజీ తరువాయి..

ఈ గుట్టకు లతీఫ్ సాబ్ గుట్ట అని పేరు ఉన్నది.

**౨ దర్గా నేపథ్యం.... పూర్వ చరిత్రు**

క్రీస్తు శకం 950 సంవత్సరంలో ఇరాన్ దేశానికి చెందిన హజరత్ సయ్యద్ లతీఫ్ ఉల్లా షా ఖాద్రి మత బోధనలు చేయడానికి నల్గొండ జిల్లాలోని జిల్లా కేంద్రంలోని



గుట్టపైకి వచ్చి స్థిర నివాసం ఏర్పాటు చేసుకుని అక్కడే భక్తులకు బోధనలు చేస్తూ వారికి వచ్చిన సమస్యలను పరిష్కరిస్తూ ఉండేవారు. అదేవిధంగా అనారోగ్య సమస్యలు ఉన్నవారికి ఆయన తన మహిమల ద్వారా బాగు చేసేవారు. ఈ విధంగా అందరికీ మంచి చేస్తూ ఆయన అక్కడే చనిపోవడంతో సమాధి కూడా గుట్టపైన కట్టారు .ఆ సమాధి ఉన్న ప్రాంతాన్ని ప్రస్తుతం దర్గా అని పిలుస్తున్నారు .లతీఫ్ సాబ్ మరణానంతరం ఆయన అన్నా కుమారులు కూడా గుట్టపైనే బోధనలు చేస్తూ అందరికీ మంచి చేసేవారు.

**౨ భక్తుల కొంగుబంగారంగా లతీఫ్ సాబ్ దర్గా**

భక్తుల కొంగు బంగారంగా లతీఫ్ దర్గా పేరుగాంచింది. గుట్ట ఎక్కాలి అంటే మొత్తం వెయ్యి మెట్ల వరకు ఉన్నాయి . మెట్లు ఎక్కలంటే కనీసం ఒక గంటసమయం పడుతుంది .దిగేటప్పుడు సులువు గనుక అరగంటలో కిందికి దిగవచ్చు. ఈనెల 17వ తేదీన ఉత్సవాలను ప్రారంభించడానికి రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, కలెక్టర్ నారాయణరెడ్డి ,ఎస్పీ శరత్చంద్ర పవర్ లు వచ్చారు . శుక్రవారం శనివారం ఆదివారం వరకు ఉత్సవాలు ఘనంగా జరగనున్నాయి. గుట్టను ఎక్కలేని వారు మెట్ల దగ్గరనే తమ మొక్కులను చెల్లించుకోవచ్చు. మూడవరోజు ఆదివారం కావలి అనే సాంస్కృతిక కార్యక్రమాలు కార్యక్రమం నిర్వహించనున్నారు .కర్ణాటక రాష్ట్రానికి చెందిన కావాలి బృందం ప్రత్యేకంగా వచ్చి ఇక్కడ సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.

**౨-వెలసిన దుకాణాలు , ఆహ్లాదకరమైన వాతావరణయి**



లతీఫ్ షా ఉత్సవాలు ప్రారంభం గనుక గుట్ట ప్రధాన ద్వారం వద్ద గల మైదానంలో రకరకాల దుకాణాలు గెలిచాయి. అందులో మహిళలకు సంబంధించిన గాజుల దుకాణాలు, మేక్ అప్ కు సంబంధించిన దుకాణాలు, మిఠాయి దుకాణాలు, మిక్చర్ దుకాణాలు, పిల్లల బొమ్మల దుకాణాలు ,కొబ్బరికాయల దుకాణాలు ,అగరవత్తుల దుకాణాలన్నీ కూడా వెలిశాయి. వాస్తవానికి ఉర్సు నాలుగు రోజులపాటు జరిగిన నెలలపాటు దుకాణాలు ఉంటాయి. ప్రతిరోజు మధ్యాహ్నం నుండి దుకాణాలు తెరవడం ప్రారంభిస్తారు రాత్రి 11:00 వరకు దుకాణాలు తెరిచే ఉంటాయి . గుట్ట దగ్గర ఆహ్లాదకరమైన వాతావరణం చోటుచేసుకుని ఉంటుంది.

**౨ భక్తులకు ఇబ్బందులు కలవకుండా అన్ని రకాలుగా సౌకర్యాలు కల్పించాము ౨**

**-ఎండి సమీవుల్లా ఖాద్రి- దర్గా మూతవల్లి**

లతీఫ్ సాబ్ దర్గాకు వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాలుగా చర్యలు తీసుకున్నాము నలువైపుల నుండి వచ్చే భక్తులకు ఇబ్బంది కలగకుండా మంచినీటి సౌకర్యం కల్పించాము. గుట్టపై కూడా మంచినీటి సౌకర్యాన్ని కల్పించడం జరిగింది .విద్యుత్ సౌకర్యం కూడా 24 గంటలు ఉంటుంది వచ్చే భక్తులు ఏమైనా ఇబ్బందులు తలెత్తితే తమ దృష్టికి తీసుకురావాలి

## కులమతాలకు అతీతంగా నిర్వహించే ఉత్సవాలకు ఎంతో ప్రాముఖ్యత

మొదటిపేజీ తరువాయి..

వెళ్లేందుకు మెట్లు, కమాన్,ఇతర అభివృద్ధి పనులను చేపట్టడం జరిగిందని తెలిపారు.హిందూ, ముస్లింలు కులమతాలకతీతంగా గుట్టపైకి వెళ్లి సయ్యద్ లతీఫ్ ఉల్లా షా ఖాద్రి ని దర్శించుకునేందుకు త్వరలోనే సుమారు 30 కోట్ల రూపాయల తో ఘాట్ రోడ్డు నిర్మాణం చేపట్టనున్నట్లు ఆయన వెల్లడించారు.జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, నల్గొండ ఇన్చార్జి ఆర్ డి ఓ శ్రీదేవి, డిఎస్పి శివరాం రెడ్డి,తహసీల్దార్ శ్రీనివాస్,కమిటీ సభ్యులు సయ్యద్ సమీ ఉల్లా ఖాద్రి, ఇతర అధికారులు ముస్లిం మత పెద్దలు తదితరులు ఈ ఉత్సవంలో పాల్గొన్నారు.

## రామాయనాన్ని రచించి ప్రపంచానికి చాటిన మహాకవి వాల్మీకి

### తహసిల్దార్ లాల్ బహుదూర్

రామన్నపేట అక్టోబర్ 17 ప్రజా జ్యోతి. రామాయణాన్ని రచించి ప్రపంచానికి చాటిన ఆది కవి వాల్మీకి మహర్షి అని రామన్నపేట తాసిల్దార్ లాల్ బహుదూర్ అన్నారు.వాల్మీకి మహర్షి జయంతి వేడుకలు స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా తాసిల్దార్ లాల్ బహుదూర్ వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల రెవెన్యూ ఇన్సిపెక్టర్ కొండ శోభ, సిబ్బంది స్రవంతి, శైలజ, పద్మ, ఉమామహేశ్వర్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.




# యువత మత్తుపదార్థాలకు బానిస కావొద్దు

మొదటిపేజీ తరువాయి..

ఒక ఉద్దేశంతో మన రాష్ట్ర సీఎం రేవంత్ రెడ్డి , సీఎం కప్పు 2024 టార్చ్ రిలే ర్యాలీని అక్టోబర్ 3 నాడు ఎల్బీ స్టేడియంలో ప్రారంభించారు

గ్రామీణ స్థాయి నుండి మండల ,జిల్లా, రాష్ట్ర స్థాయి వరకు ఈ






క్రీడా కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.గ్రామీణ ప్రాంతంలో దాగి ఉన్న మట్టిలో మాణిక్యాలన్నీ వెలికి తీసి యువతలో దాగివున్న క్రీడాకారులను వెలికి తీసి వారికి మంచి సౌకర్యాలు కల్పించి, మంచి భవిష్యత్తు ఇవ్వాలని ఉద్దేశంతో ఈ క్రీడలను ప్రారంభించడం జరుగుతుందన్నారు.

యువత క్రీడలలో పాల్గొనడం వల్ల శారీరకంగా దృఢంగా ఉండడమే కాకుండా,మానసికంగా కూడా ఆరోగ్యంగా ఉంటారన్నారు.పదేళ్ల పాటు అధికారంలో ఉన్న గత ప్రభుత్వం క్రీడా రంగాన్ని పూర్తిగా నిర్వీర్యం చేసిందన్నారు. రేవంత్ రెడ్డి ప్రజాపాలన ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేసిందన్నారు. విద్యార్థులు చదువులతో పాటు..క్రీడల్లో ంా ణి ం చా ల ని పిలుపునిచ్చారు.సీఎం కప్ పట్ల విస్తృతంగా చైతన్యం కలిగించి పట్టణ, గ్రామీణ ప్రాంతాల నుంచి క్రీడాకారులు పాల్గొనేలా చూడాలన్నారు.

## క్రీడలతోనే అంతర్జాతీయ గుర్తింపు

మొదటిపేజీ తరువాయి..

వస్తుందని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ అన్నారు.గురువారం సి యం కప్ -2024 టార్చ్ ని ఎస్ వి ఇంజనీరింగ్ కళాశాల వద్ద వెలిగించి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్,ఎస్ పి సన్ ప్రీత్ సింగ్ తో కలిసి ర్యాలీ ని జెండా ఊపి ప్రారంభించారు.ఈ సందర్బంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు చదువు తోపాటు క్రీడలపై శ్రద్ధ పెట్టి గుర్తింపు తెచ్చుకోవాలని అన్నారు.ఓలంపిక్ క్రీడా పోటీలలో తెలంగాణ రాష్ట్రం నుండి పథకం తేచ్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం క్రీడ లకు అధిక ప్రాధాన్యతను ఇస్తుందని కలెక్టర్ తెలిపారు.పల్లెల నుండి ప్రపంచ స్థాయి విజేత కొరకు నినాదం తో క్రీడా కారులతో సి యం కప్ -2024 టార్చ్ ని రాష్ట్రమంతా పర్యటన చేస్తున్నారని తెలిపారు.సీఎం కప్ -2024 టార్చ్ ర్యాలీ ఎస్ వి ఇంజనీరింగ్ కాలేజీ నుండి సంతోష్ బాబు చౌరస్తా మీదుగా కొత్త బస్టాండ్ వరకు తీశారు.ఈ కార్యక్రమం లో రేజిలింగ్ కోచ్ నందకిషోర్,నోడల్ అధికారి మధు,స్పోర్ట్స్ స్కూల్ స్పోర్ట్స్ అధికారిబ ఆర్ కె బోస్,చీఫ్ అట్లేటిక్ కోచ్ యం



డి గౌస్,డి వై ఎస్ ఓ రామ చంద్రరావు,అదనపు ఎస్ పి జనార్దన్ రెడ్డి,క్రీడా కారులు,పి ఈ టి లు,ఉపాధ్యాయులు,యువజన సంఘం నాయకులు,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## అక్షర యోధుడు షోయబుల్లాఖాన్ కి ఆశ్రునివాళి

మిర్యాలగూడ, అక్టోబర్ 17,( ప్రజాజ్యోతి ):

అక్షర యోధుడు షోయాబుల్లాఖాన్ 104వ జయంతి సందర్భంగా గురువారం మిర్యాలగూడ మండలం జప్తివీరప్పగూడెం జిల్లా పరిషత్ హైస్కూల్లో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శిరీష మాట్లాడుతూ అక్షరాన్ని ఆయుధంగా మార్చి నియంతృత్వం పై సమరం సాగించి, ప్రజల ఆకాంక్షలు ప్రతి ఫలించే విధంగా వార్తలు రాసిన గొప్ప కవి, రచయిత షోయబుల్లాఖాన్ అని అన్నారు. ప్రజలకు ప్రశ్నించే ధైర్యాన్ని కల్పించి ఆనాటి నిరంకుశ నిజాం సైన్యమైనటువంటి రజాకారులపై తన పెన్ను ద్వారా అక్షర తూటాలు సంధించిన అక్షర యోధుడు, జర్నలిజానికి నిలువెత్తు నిదర్శనం షోయాబుల్లాఖాన్ అని అందుకే ఆయనలాగా మనం కూడా అన్యాయాన్ని ఎదిరించడానికి నిరంకుశత్వ పరిపాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసినప్పుడే వారి యొక్క ఆశయాలను సాధించగలుగుతామని, అప్పుడే వారికి నిజమైన నివాళి అని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు గుడిపాటి కోటయ్య, వై .దామోదర్ రెడ్డి,పి.జగదీశ్వర్ రెడ్డి,టి.శ్రీనివాసరెడ్డి,డి.జలరాం ఎన్.చంద్రకళ,డి.రవి తదితరులు పాల్గొన్నారు.



ప్రజాజ్యోతి
గురువారం, 17 అక్టోబర్ 2024

## మృతుడి నరేష్ కుటుంబాన్ని ఆర్థిక సాయం

ఆత్మకూర్ ఎం అక్టోబర్ 17( ప్రజా జ్యోతి) ఆత్మకూరు మండల కేంద్రానికి చెందిన మెరుగు కృష్ణ (కావలి ) చిన్న కుమారుడు నరేష్ మరణించారు వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ కె హెచ్ ఆర్ ఫౌండేషన్ సహకారంతో 5,000 ఐదువేల రూపాయలు ఆర్థిక సహాయాన్ని బీ ఆర్ ఎస్



మండల శాఖ అధ్యక్షులు ఆత్మకూర్ ఎం మాజీ సర్పంచ్ బీసు చందర్ గౌడ్ అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు యాస ఇంద్రారెడ్డి మండల సెక్రెటరీ జనరల్ పంజాల వెంకటేష్ గౌడ్ జిల్లా నాయకులు కోరే బిక్షపతి సీనియర్ నాయకులు నాతి రాజు గౌడ్, మల్ల బీరయ్య, ఎండీ అజిమోద్దీన్, పాశం శేఖర్ నాతి బిక్షపతి, పొన్న గాని జహంగీర్ గౌడ్ సోషల్ మీడియా మండల కన్వీనర్ ఎలగందుల విజయ్ తదితరులు పాల్గొన్నారు

## మహర్షి వాల్మీకి నివాళులర్పించిన ఎంపీడీవో సిబ్బంది

ఆలేరు, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి): రామాయణం రచించిన మహర్షి



వాల్మీకి జయంతి పురస్కరించుకుని గురువారం ఆలేరు ఎంపీడీవో కార్యాలయంలో వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్, ఎంపీఓ, సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణకు వ్యతిరేకంగా ఉద్యమ కార్యాచరణ సిద్ధం కావాలి

**నూతన నియోజకవర్గాల కమిటీల ఏర్పాటు**

**ఎస్సీ వివిపియస్ నల్లగొండ జిల్లా చైర్మన్ లకుమాల మధుబాబు**

నల్గొండ అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి) నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఎస్సీ వర్గీకరణ వ్యతిరేక పోరాట సమితి నల్లగొండ జిల్లా చైర్మన్ లకుమాల మధుబాబు అధ్యక్షతన



కో చైర్మన్లు నియమించడం జరిగి%శీ%ది అని ఆయన అన్నారు కో చైర్మన్లుగా చింతపల్లి బాలకృష్ణ అద్దంకి రవీందర్ సంద యాదగిరి నామచక్రవర్తి మరియు రాష్ట్ర నాయకులు చింతపల్లి లింగమయ్య అనిమల్ల అనిల్ ఆధ్వర్యంలో ఉద్యమ కార్యాచరణ కోసం నల్లగొండ జిల్లాలోని ఆరు నియోజకవర్గాలలో నూతన కమిటీలను ఎంపిక చేస్తున్నారు ఈ సందర్భంగా జిల్లా చైర్మన్ లకు మల్ల మధుబాబు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ రాజ్యాంగ విరుద్ధమని సుప్రీంకోర్టు గతంలో ఇచ్చిన తీర్పును వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు అలాగే ఈనెల 18వ తేదీన నల్లగొండ నియోజకవర్గంలో 19న నకిరేకల్, 21 న మునుగోడు, 22న దేవరకొండ, 23న నాగార్జునసాగర్, 24న మిర్యాలగూడలో నూతన కమిటీలను ఎంపిక చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కమిటీలకు నియోజకవర్గంలో ఉన్న మాలలు అందరూ ఏకమై కలిసి రావాలని కోరుకున్నారు

# పుకార్లు చికార్లు కొట్టిన వేళా..

మొదటిపేజీ తరువాయి..

ఒక నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. గ్రామ దేవతలకు శాంతి కలగజేయకపోవడంతో కీడు ఆవహించి మృత్యు ఘోష వినిపిస్తుందన్న మూఢ



విశ్వాసాన్ని బలపరచడంతో ఊరు ఊరంతా ఖాళీ చేసేందుకు సిద్ధపడింది . శ్రావణమాసం సందర్భంగా గ్రామంలో వనభోజనాలు నిర్వహించినప్పటికీ గ్రామ-స్తులంతా ఈ కార్యక్రమాన్ని పూర్తిస్థాయిలో నిర్వహించలేదని నిర్ధారణకు వచ్చారు. దీంతో మరో మారు ఊరు వదిలి వన భోజనాలు నిర్వహించుకోవాలంటూ గ్రామంలో టాంటాం సైతం వేయించడం జరిగింది. పెద్దల నిర్ణయానికి కట్టుబడిన వేములపల్లి మండలం శెట్టిపాలెం గ్రామానికి చెందిన చిన్నా పెద్దలంతా గురువారం ఖాళీ చేసి సామూహిక వనభోజనాలకు ఊరు విడిచి వెళ్లారు.

**50 ఏళ్ల ఆనవాయితీ మళ్ళీ కొనసాగింపు :-**

ఇదే గ్రామంలో గత 50వేల క్రితం వరుస మరణాలు చోటుచేసుకున్నట్లు స్థానికులైన పెద్దవారు చెబుతున్నారు. అప్పట్లోనూ గ్రామ పెద్దల తీర్మానం మేరకు



సూర్యోదయానికి ముందే ఊరు ఖాళీ చేసి పొలిమేర అవల వంటావార్పు నిర్వహించి కీడు తొలగించుకొని సూర్య అస్తమయం తర్వాత గ్రామంలోకి తిరిగి ప్రవేశించారట అదే తరహాలో ప్రస్తుతం ఊరు ఖాళీ చేసిన ప్రజలు.

కంప్యూటర్ యుగంలోనూ మూఢనమ్మకాలకు గ్రామస్తులు ఎనలేని ప్రాధాన్యత ఇస్తున్నట్లుగా ప్రచారం జరుగుతుంది అమావాస్య,పున్నమి రోజులతోపాటు ప్రతి వారంలో వచ్చే గురు,ఆదివారాల్లో ప్రధాన కూడళ్ళు వద్ద టెంకాయ, నిమ్మకాయలు,పసుపు, కుంకుమ, బొగ్గులు ఉంచి బాణామతిని తలపించే విధంగా పూజలు నిర్వహిస్తున్న తీరు ఇక్కడ ప్రత్యక్షమవుతుంది. దీంతో గ్రామం గుండా ఇతర ప్రాంతాలకు వెళ్లే వాహనదారులు, పాదచారు లు వాటిని దాటేందుకు భయాందోళనలకు గురవుతున్న పరిస్థితి ప్రతి వారం దర్శనమిస్తుంది. మూడ నమ్మకాలను బలపరుస్తున్న స్థానికులు తమ విశ్వాసాన్ని నిర్ధారించుకునేందుకు ఏకంగా గ్రామాన్ని ఖాళీ చేసేందుకు సిద్ధపడగా దీనిపై విద్యావంతులు, జన విజ్ఞాన వేదిక ప్రతినిధులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేస్తున్నారు. పోలీసులు గ్రామాలలో మూఢనమ్మకాలపై అవగాహనా సదస్సులు ఏర్పాటు చేస్తున్నప్పటికీ... మిర్యాలగూడ డివిజన్లో పోలీసులే మూఢనమ్మకాలు పాటిస్తున్నారంటూ ప్రజలు పెదవి విరుస్తున్నారు..

## మైనర్ విద్యార్థిని విచక్షణా రహితంగా కొట్టిన ప్రిన్సిపాల్ పై చర్యలు తీసుకోవాలి

బాలల హక్కులను కాపాడాలి

బాలల హక్కుల పరిరక్షణ వేదిక జిల్లా నాయకులు కొడారి వెంకటేష్

భువనగిరి,అక్టోబర్ 17(ప్రజాజ్యోతి) భువనగిరి పట్టణంలోని సిద్దార్థ ఐటిఐ లో డీజిల్ మెకానిక్ మొదటి సంవత్సరం చదువుతున్న విద్యార్థి పొన్నెబోయిన శివకుమార్ (17)



ను,సిద్దార్థ ఐటిఐ ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి విచక్షణా రహితంగా కొట్టడం చాలా దారుణమని బాలల హక్కుల పరిరక్షణ వేదిక యాదాద్రి భువనగిరి జిల్లా నాయకులు కొడారి వెంకటేష్ అన్నారు. గురువారం ఐటిఐ లో బాదిత విద్యార్థి శివ కుమార్ ను కొడారి వెంకటేష్ పరామర్శించారు. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ మైనర్ విద్యార్థుల పట్ల ప్రిన్సిపాల్ అరాచకాలు,ఆగడాలు ఎక్కువయ్యాయని, బూతు మాటలతో తిడుతూ విద్యార్థులను మానసికంగా శారీరకంగా హింసిస్తున్నాడని ఆయన ఆరోపించారు. ఐటిఐ విద్యార్థుల,హాజరు శాతం తక్కువగా ఉంటే డబ్బులు వసూలు చేయడం వార్షిక పరీక్షలు రాయడానికి డబ్బులు,చివరకు పాసైన తరువాత సర్టిఫికెట్ లు తీసుకోవడానికి కూడా ప్రిన్సిపాల్ డబ్బులు వసూలు చేస్తున్నాడని ఆయన ఆరోపించారు. బాధిత విద్యార్థి గత వారం రోజులుగా కామెర్లతో అనారోగ్యంతో బాధపడుతున్నా,కనీసం మానవత్వం లేని ప్రిన్సిపాల్ కోపంతో కర్ర తో విచక్షణా కోల్పోయి శరీరం పై వాతలు వచ్చే విధంగా కొట్టడం బాలల హక్కుల ఉల్లంఘనగా మేము భావిస్తున్నామని ఆయన అన్నారు. మూడు మాసాల క్రితమే ఐటిఐ లో చేరిన విద్యార్థిపదవ తరగతి మెమో తెమ్మని చెప్పినా,తేలేదనే కోపంతో ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డి అగ్రకుల అహంకారంతో దొర పోకడలతో,నియంతృత్వ దోరణులతో విద్యార్థుల పట్ల తల్లిదండ్రుల పట్ల కరంగా ప్రవర్తిస్తున్నాడని ఆయన ఆరోపించారు. మైనర్ విద్యార్థి శివ కుమార్ ను బూతు మాటలతో మానసికంగా హింసించడమే కాకుండా, శారీరకంగా గాయపరచిన ప్రిన్సిపాల్ మోహన్ రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అతన్ని బాలల హక్కుల చట్టం ప్రకారం శిక్షించాలని కొడారి వెంకటేష్ డిమాండ్ చేశారు.

## మహా రుద్రాభిషేక కార్యక్రమాన్ని పండగలా జరుపుకోవాలి: మహిళ భక్త సేవకుల కమిటీలు

హుజూర్ నగర్ అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి) పట్టణం లోని ఎన్ ఎస్ పి క్యాంపు ఉన్నత పాఠశాల గ్రౌండ్ లో ఈ నెల 27 న నిర్వహించనున్న మహా రుద్రాభిషేకం కార్యక్రమాన్ని ఊరి పండగ ల జరుపు కోవాలని మహా రుద్రాభిషేకం నిర్వహణ కమిటీ సభ్యులు పోలిశెట్టి. లక్ష్మీనరసింహ రావు, ఇరుగంటి నాగేశ్వర్ రావు అన్నారు. గురువారం స్థానిక సాయిబాబా కళ్యాణ మండపం లో మహా రుద్రాభిషేకం నిర్వహణ కు మహిళ భక్త సేవకుల కమిటీలు ఏర్పాటు చేశారు. లోక కళ్యాణార్థము 27 న మన హుజూర్ నగర్ లో నిర్వహించే మహా రుద్రాభిషేకం కార్యక్రమం విజయవంతం చేయాలని, బంధువులు స్నేహితులను ఆహ్వానించి మహా రుద్రాభిషేకం లో పాల్గొనేలా చూడాలన్నారు. అదే రోజు ఉదయం ప్రతి ఇంటినుండి ఒక బిందె మంచినీరు తీసుకుని రావాలని, మహిళ కమిటీ భక్త సేవకులు స్వచ్ఛందంగా ముందుకు రావడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మహా రుద్రాభిషేకం నిర్వహణ కమిటీ సభ్యులు యడ్ల విజయ్ కితా సుధాకర్ , గుండా శ్రీనివాస్ ఏలూరి రాంబాబు, పి ఎ సి ఎస్ మాజీ చైర్మన్ యరగాని శ్రీనివాస్ గౌడ్ , ఆంజనేయస్వామి గుడిచైర్మన్ పోలిశెట్టి వెంకటేశ్వర్లు ,వర్తక సంఘం చైర్మన్ వీరమల్ల నరసింహ రావు, ఆర్యవైశ్య సంఘం చైర్మన్ ఓరుగంటి నరసింహారావు,బోనాల నారాయణరావు సేవా కమిటీ మహిళా అధ్యక్షురాలు వెంకటలక్ష్మి, రేణుక నాగలక్ష్మి, మంత్రీ ప్రగడ గిరిజా కుమారి శోభ, రమణ ,ఝాన్సీ, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## మృతుని కుటుంబానికి పద్మశాలి 3వ వాడ సభ్యులు 25కీలో బియ్యం సాయం


రాజపేట, అక్టోబర్ 17( ప్రజా జ్యోతి ) రాజాపేట మండల కేంద్రంలో ఇటీవల మరణించిన మెరుగు శ్రీనివాస్ కుటుంబానికి పద్మశాలి 3వ వాడ సభ్యులు గురువారం 25 కి లోల బియ్యం, జైశ్రీరామ్ ఫౌండేషన్ వారు 5వేల



రూపాయలు , నమిల కేదారి 5వేల రూపాయలు , రాజపేట గ్రామ పంచాయతీ సిబ్బంది 13400 వేల రూపాయల నగదు ను అందజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి 3వ వాడ సభ్యులు పెంట రమేష్, బల్ల కృష్ణ, బల్ల బద్రి నారాయణ, సన్నపురి నర్సింహులు, బోల్లు నర్సింహులు, కుడికాల నరేందర్, గరుదాస్ శ్రీశైలం, పెంట సత్యనారాయణ,దాచేపల్లి రాజు,జై శ్రీ రాం ఫౌండేషన్ సభ్యులు,నమిలే కేదారి , గ్రామ పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు చెప్పారు.

## రాజాపేటలో తండ్రికి కొరవి పెట్టిన కూతురు

రాజపేట అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి) రాజపేట మండల కేంద్రంలోని పద్మశాలి నిరుపేద కుటుంబానికి



చెందిన మెరుగు శ్రీనివాస్ గురువారం తెల్లవారుజామున అకస్మాత్తుగా అనారోగ్యంతో మరణించగా కూతురు తలకొరివి పెట్టిన సంఘటన అందరినీ కలచివేసింది. శ్రీనివాస్ కి భార్య ఇద్దరు కూతుర్లు మాధురి, మానస ఉండగా కొడుకులు లేకపోవడంతో కూతురు మాధురి దహన సంస్కారాలు చేసారు. ఈ హృదయ విహార సంఘటన గ్రామస్తులందరని కంటతడి పెట్టించింది. నిరుపేద కుటుంబానికి చెందిన శ్రీనివాసు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని పద్మశాలి 3వ వాడ సభ్యులు పెంట రమేష్ , బల్ల బద్రి నారాయణ ,బల్ల కృష్ణ ,సన్నపురి నర్సింహులు, బోల్లు నర్సింహులు, కుడికాల నరేందర్, గరుదాస్ శ్రీశైలం ,పెంట సత్యనారాయణ లు కోరారు.

## బాధిత కుటుంబానికి బియ్యం అందజేత

ఆలేరు, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి): ఇటీవల అకాల మరణం పొందిన చింతకింది శివకుమార్ కుటుంబాన్ని చేయుత సభ్యులు వ రా మ ర్శిం చా రు.



గురువారం ఆలేరు పట్టణంలోని క్రాంతి నగర్ కాలనీలో చింతకింది శివకుమార్ తండ్రి చింతకింది శ్రీనివాస్ ను పలకరించిన చేయుట సభ్యులు తమ ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి చేయుట సభ్యులు డాక్టర్ చింతకింది మురహరి, చిక్క శ్రావణ్ కుమార్, డాక్టర్ సిహెచ్ వెంకటయ్య, వంగరి శివకుమార్, డాక్టర్ చింతకింది వెంకటేష్, గజ్జల రమేష్, బేతి బాలరాజు, ఎన్నం సోమరాజు, ఎలగందుల దయాకర్, చింతకింది బాలరాజు, చింతకింది కృష్ణ, చింతకింది మార్కండేయ, చింతకింది సిద్దేశ్వర్ తదితరులు ఉన్నారు.

# ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది

### సన్నాలకు 500 రూపాయల బోనస్ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్

తుంగతుర్తి అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి) తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులకు ఎటువంటి నష్టం జరగకూడదని భావించి పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తుందని తుంగతుర్తి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు దొంగరి గోవర్ధన్ అన్నారు. మండల పరిధిలోని అన్నారం గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఎంపీడీవో శేషు కుమార్ తో కలిసి ప్రారంభించి మాట్లాడారు. రైతులు పండించిన ధాన్యాన్ని చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని తెలిపారు. ప్రతి ఒక్క రైతు తమ ధాన్యాన్ని కేంద్రాలకు తరలించుకొని గిట్టుబాటు ధరను పొందాలని సూచించారు.ఏ గ్రేడ్ ధాన్యానికి 2320 రూపాయలు బి గ్రేడ్ ధాన్యానికి 2300 ప్రభుత్వం చెల్లిస్తుందన్నారు. అదేవిధంగా సన్నాలకు 500 రూపాయలను అధికంగా బోనస్ ఇవ్వనున్నట్లు తెలిపారు.జనవరి మాసం నుంచి రేషన్ దుకాణాలతో ప్రజలకు సన్న బియ్యం అందించే ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని తెలిపారు.ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఎటువంటి ఇబ్బందులు లేకుండా నిర్వాహకులు ఏర్పాట్లు చేస్తున్నారని తెలిపారు. ప్రతినిత్యం నిర్వాహకులు కేంద్రాలను పరిశీలించి ఎప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించాలన్నారు. ఎటువంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని పేర్కొన్నారు. ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే రైతులకు డబ్బులు సైతం ప్రభుత్వం చెల్లిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఏపీఎం కొమ్ము రాంబాబు,కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు తిరుమల ప్రగడ కిషన్ రావు,



నల్లు రామచంద్రారెడ్డి, మిట్టగడుపుల అనూఖ్,సీసీ గడ్డం గిరి, నర్సింగ్ నాయక్,నర్మదా, మహిళా సంఘం సభ్యులు, ఐకెపి నిర్వాహకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# మహర్షి వాల్మీ జన్మదిన వేడుకలు

### కవి మహర్షి వాల్మీకి జీవిత చరిత్ర తెలుసుకోవడం ద్వారా నేటి తరం వారి స్ఫూర్తితో ముందుకు వెళ్లాలి

### జిల్లా కలెక్టర్ హనుమంతు కే జండగే

యాదాద్రి భువనగిరి అక్టోబర్ 17(ప్రజా జ్యోతి) జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో మహర్షి వాల్మీకి జయంతిని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ గంగాధర్, రెవిన్యూ జిల్లా అదనపు కలెక్టరు బెన్ షాలోమ్ మహర్షి వాల్మీకి చిత్ర పటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రామాయణం చదివినప్పుడల్లా అందరికి ఆదికవి వాల్మీకి గుర్తుకు వస్తారన్నారు.ప్రతి ఒక్కరూ అనుసరించవలసిన ఆదర్శకావ్యం రామాయణమని అలాంటి రామాయణాన్ని రచించిన వాల్మీకి జీవిత చరిత్రలను తెలుసుకోవడం ద్వారా స్ఫూర్తిని పొంది, వారి మార్గంలో పయనించడం ద్వారా అనుకున్న లక్ష్యాలను సాధించగలుగుతామన్నారు.రామాయణం లో మానవ విలువలు గురించి, మనిషి ఎలా ఉండాలో తెలియచేసిన వాల్మీకి అందరికి స్ఫూర్తి దాయాకమని, వారి స్ఫూర్తి తో నేటితరం ముందుకు వెళ్లాలని అన్నారు.ప్రతీ రోజు మనం చేసే పనుల్లో మంచి, చెడును గ్రహించి మానవత దృక్పథం కలిగి ఉండాలని,అలాగే చేసే ప్రతీ పనిని అంకితభావంతో చేయాలన్నారు.



ఈ కార్యక్రమంలో జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి నాగిరెడ్డి,జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి యాదయ్య , కలెక్టరెట్ ఏఓ జగన్ మోహన్ ప్రసాద్ , వాల్మీకి బోయ కమ్యూనిటీ జిల్లా ప్రెసిడెంట్ రాజయ్య,కమ్యూనిటీ సభ్యులు,వివిధ శాఖలకి చెందిన అధికారులు ,కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# అర్హులైన పేదలకు రేషన్ కార్డులు అందించాలి

ఆలేరు, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి): అర్హులైన పేదలకు తెల్ల రేషన్ కార్డులు అందించాలని సిపిఐ పట్టణ కార్యదర్శి ఎంఎ ఇక్బాల్ అన్నారు. గురువారం ఆలేరు పట్టణంలోని రంగనాయక కాలనీ లో సిపిఎం 5వ మహాసభ జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా పేదలకు రేషన్ కార్డులు ఇవ్వకపోవడంతో ఇబ్బందులు వారు ఎదుర్కొంటున్నారని, అత్యవసరంగా వైద్య సహాయం కోసం వెళ్తే రేషన్ కార్డు లేవని కారణంతో ఆసుపత్రులలో ఫీజులు కట్టలేక అవస్థలు పాలవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత 30 సంవత్సరాలుగా ఆలేరు పట్టణంలో నివాసముంటున్న ఉమ్మడి కుటుంబాలు వేరుపడి అద్దె ఇళ్లలో నివాసం ఉంటున్నారని వారికి డబ్బులు బెడ్రూంలో గాని, నివేశన స్థలాలు గాని అందలేదని, అర్హులైన వారికి నివేషణ స్థలాలు తక్షణమే ఇవ్వాలని అన్నారు. ప్రభుత్వ అసైన్డ్ భూములను కొందరు కబ్జా చేస్తున్న ప్రభుత్వ యంత్రాంగం వారిపై ఎటువంటి చర్యలు తీసుకోవడం లేదని పేదలకు 80 గజాల స్థలం పేదలకు ఇవ్వడం లేదని, అధికారంలోకి వచ్చిన వెంటనే అర్హులైన వారందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా ఇచ్చిన మాట నిలబెట్టుకొని పేదలకు అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో రంగనాయక వీధి వార్డు శాఖ కార్యదర్శిగా బోనగిరి గణేష్ ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఘనగాని మల్లేశం, కోరుటూరి ఉపేందర్, మాదాని నవీన్, ఘనగాని రాజు, ఎండి అమీర్, బాలరాజు తదితరులున్నారు.



## ప్రధానమంత్రి సురక్ష బీమా, జీవనజ్యోతి పాలసీలను వినియోగించుకోవాలి

### మేనేజర్ నవీన్ కుమార్

పెన్ పహాడ్ అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి): మండల పరిధిలోని చీదెళ్ల గ్రామ పంచాయతీ ఆవరణలో ఆ గ్రామ భారతీయ స్టేట్



బ్యాంకు మేనేజర్ నవీన్ కుమార్, ప్రధానమంత్రి సురక్ష బీమాయోజన, జీవనజ్యోతి బీమాయోజన వలన ఇన్సూరెన్స్ ఉపయోగాల గురించి బ్యాంకు ఖాతాదారులకు వివరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,భారతీయ స్టేట్ బ్యాంక్ జీరో అకౌంట్ ఉన్న ప్రతిఒక్కరు ప్రధానమంత్రి సురక్ష బీమా యోజన కింద ఒక సంవత్సరానికి 436 రూపాయలు, జీవనజ్యోతి పాలసీకి 20 రూపాయల చొప్పున చెల్లిస్తే పాలసీదారుడు ఆకస్మికంగా మ-రణించినచో నామిని కుటుంబ సభ్యులకు ప్రతిపాలసీకి రెండు లక్షల ప్రీమియం వర్తిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కస్టమర్ సర్వీస్ పాయింట్ వారు బాల బాలకృష్ణ ఎఫ్ఓసి, టి యశోద, తాడూరి లింగయ్య, వెల్పుల నరేష్, వాస కృష్ణ, పాలసీదారులు కొప్పోజు వెంకటేశ్వర్లు,కాంపెల్లి తిరపారెడ్డి, షేక్ సైదులు, తాడూరి రాములు, బెల్లంకొండ రాములు, వెంకట్ రెడ్డి, రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## అన్ని దానాల కన్నా మహాదానం రక్తదానం

కోదాడ టౌన్ అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి)

అన్ని దానాల కన్నా గొప్పదనం రక్తదానం,రక్తదానం చేయండి మరి ఒకరికి ప్రాణదాతలుగా నిలబడండి అని ఎంబిఎం ట్రస్టు సభ్యులు అన్నారు. గురువారం కోదాడ ఉషా నర్సింగ్ హోమ్



లో కోడి అనుష సూర్యాపేట వారికి అత్యవసర ఆపరేషన్ నిమిత్తం బి పాజిటివ్ బ్లడ్ అవసరం అని డాక్టర్ చెప్పడంతో తెలుసుకున్న ఎంబిఎం గ్రూప్ సభ్యులైన కోదాడ కు చెందిన హర్ష స్టూడియో బాలు వారికి బ్లడ్ ఇచ్చి ప్రాణదాతగా నిలిచారు. ఈ సందర్భంగా గ్రూపు సభ్యులు మాట్లాడుతూ ట్రస్ట్ ద్వారా ఇప్పటివరకు ఎంతోమందికి రక్తాన్ని అందించి ప్రాణదాతగా నిలుస్తున్నా మని తెలిపారు. రాబోయే రోజులలో ఈ ట్రస్టు ద్వారా ఎంతోమందికి రక్తం అందించడానికి సహకరిస్తున్న గ్రూపు సభ్యులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలియజేశారు. బాలు ఇప్పటివరకు ఎంబిఎం ట్రస్టు ద్వారా 06 సార్లు బ్లడ్ ఇవ్వడం జరిగిందని వారికి ఎంబిఎం ట్రస్టు సభ్యుల తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇప్పటివరకు ఈ ట్రస్ట్ కు సహకరిస్తున్న ప్రతి ఒక్కరికి ట్రస్టు తరఫున ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంబిఎం ట్రస్ట్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# బాపట్ల టూ ముంబై, గుజరాత్

### పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసిన పోలీసులు

### రెండు లారీల్లో తరలిస్తున్న 50.44 టన్నుల బియ్యం పట్టుకున్న వాడపల్లి పోలీసులు

### వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

మిర్యాలగూడ, అక్టోబర్ 17,( ప్రజాజ్యోతి ): పేద ప్రజల సంక్షేమం కోసం ప్రభుత్వం అందిస్తున్న పిడిఎస్ బియ్యం అక్రమార్కుల జేబులు నింపుతుంది. ఆంధ్రప్రదేశ్ లోని బాపట్ల ను అడ్డగా చేసుకొని సేకరించిన బియ్యాన్ని హై పాలిష్ రైస్ గా మార్చి దేశంలోని పలు రాష్ట్రాలకు తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్న ముఠా గుట్టును వాడపల్లి పోలీసులు ఛేదించారు. సుమారు 18 లక్షల విలువైన రెండు లారీలలో తరలిస్తున్న 504.40 క్వింటాళ్ల బియ్యాన్ని దామరచర్ల మండలం



వాడపల్లి సరిహద్దు చెక్ పోస్ట్ వద్ద స్వాధీనం చేసుకున్నారు. కేసు వివరాలను జిల్లా పోలీస్ కార్యాలయంలో ఎస్పీ శరత్ చంద్ర పవార్ వెల్లడించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని గుంటూరు జిల్లా బాపట్ల కు చెందిన చీమకుర్తి సుధాకర్ తనకు చెందిన శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర ట్రేడర్స్, అయ్యప్ప ట్రేడర్స్ పేరిటవున్న రైస్ మిల్లులో రైతుల నుండి వడ్ల కొనుగోలు చేయడంతో పాటు, దళారుల నుండి తక్కువ ధరకు పిడిఎస్ బియ్యాని సేకరించి తన మిల్లులో హైపాలిష్ చేసి సన్న బియ్యం గా మార్చి, పట్టి బియ్యాన్ని 30 కేజీల ప్లాస్టిక్ బ్యాగులలో పార్సిల్ చేసి వాటికి నకిలీ బిల్లులు కూడా తయారుచేసి ఎవరికి అనుమానం రాకుండా గుంటూరు పట్టణానికి చెందిన అశోక్ అనే ఏజెంట్ ద్వారా తెలంగాణ, తమిళనాడు,కర్ణాటక, మహారాష్ట్ర, గుజరాత్ రాజస్థాన్ రాష్ట్రాలకు ప్రతినెల 10 నుండి 12 లారీల వరకు తరలిస్తూ పోలీసులు, పౌరసరఫరాల శాఖ అధికారుల కళ్ళు కప్పి దర్జాగా దందా కొనసాగిస్తున్నాడని తెలిపారు. ఈ క్రమంలోని గురువారం కర్ణాటక రాష్ట్రానికి చెందిన సయ్యద్ సలావుద్దీన్ చెందిన లారీలో 25 టన్నుల బియ్యాన్ని తరలిస్తుండగా పక్క సమాచారం అందుకున్న వాడపల్లి



పోలీసులు, పౌరసరఫరాల శాఖ అధికారులతో కలిసి తెల్లవారు జామున బార్డర్ చెక్పోస్ట్ వద్ద దాడి చేసి లారీని పట్టివేశారు. మరికొంత సమయానికి గుజరాత్ రిజిస్ట్రేషన్ కలిగిన లారీలో మరో 250 క్వింటాళ్ల బియ్యాన్ని తరలిస్తుండగా స్వాధీనపరుచుకున్నారు. ఈ కేసులో డ్రైవర్ భీమయ్య తో పాటు చీమకుర్తి సుధాకర్, సయ్యద్ సలావుద్దీన్లను అదుపులోకి తీసుకోగా, గుంటూరుకు చెందిన అశోక్ పరారీలో ఉన్నట్లు తెలిపారు. పట్టుకున్న బియ్యం విలువ సుమారు 18 లక్షల వరకు ఉంటుందని తెలిపారు. అక్రమ దందాను అరికట్టడంలో చకచక్యంగా వ్యవహరించిన మిర్యాలగూడ డి.ఎస్.పి కె. రాజశేఖర్ రాజు, రూరల్ సీఐ కె. వీరబాబు, వాడపల్లి ఎస్సై ఇరుగు రవి, సిబ్బందిని ఎస్పీ ప్రత్యేకంగా అభినందించారు.

పిడిఎస్ అక్రమ రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవు :- పిడిఎస్ బియ్యం అక్రమ రవాణాకు పాల్పడితే ఎంతటి వారైనా ఉపేక్షించేది లేదని, కఠిన చర్యలు తప్పవని ఎస్పీ శరత్ చంద్ర పవార్ హెచ్చరించారు. పిడిఎస్ అక్రమ రవాణాకు అడ్డుకట్ట వేసేందుకు జిల్లా సరిహద్దు చెక్పోస్టుల వద్ద పోలీసుల నిరంతర పర్యవేక్షణ ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

# స్నేహితులకు పదోన్నతులు రావడం ప్రశంసనీయం

### సాయి మందిరం చైర్మన్ నల్లపాటీ నరసింహారావు

కోదాడ టౌన్ అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి)

స్నేహితులకు పదోన్నతులు రావడం ప్రశంసనీయమని సాయి మందిరం చైర్మన్ నల్లపాటి నరసింహారావు అన్నారు. గురువారం కోదాడ మండల పరిధిలోని సాయిబాబా మందిరంలో 1980-81 పదవ తరగతి స్నేహితులతో కలిసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం పదోన్నతులు పొందిన కోదాడ టౌన్ పోలీస్ స్టేషన్లో ఏఎస్ఐ గా పని చేస్తున్న పులి వెంకటేశ్వర్లు కు ఎస్సైగా ప్రమోషన్ రావడం, పిఆర్టియు రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు మాతంగి ప్రభాకర్ రావు రెండోసారి ఎన్నిక కావడం, మునగాల ఎంఈఓ గా పిడతల వెంకటేశ్వర్లు నూతనంగా బాధ్యతలు చేపట్టినందుకు వారికి ఘన సన్మానం నిర్వహించారు. వీరందరూ వారి పదవ తరగతి చిన్ననాటి స్నేహితులుగా తెలిపారు. అనంతరం దాతలు తొండపు రాంబాబు, కుమారుడు హర్షవర్ధన్ సహకారంతో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ సత్యనారాయణ, మాజీ సర్పంచ్ ముంద్ర రంగారావు, అల్లాని శరబయ్య, ముంద్ర రమేష్, ముంద్ర శ్రీను, సుబ్బారావు,కనగాల



నారాయణ, జూలూరి శ్రీనివాస్, మురళి, సత్తిబాబు, కొల్లి ప్రమీల, పూర్ణయ్య, కోదాటి మాధవరావు, బాలాజీ దాస్, కృష్ణమూర్తి, బాలాజీ, ఆదినారాయణ, ముంద్ర రవి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# పాడి రైతులు ఉచిత టీకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఆలేరు, సెప్టెంబర్ 17 (ప్రజాజ్యోతి):

రాష్ట్ర ప్రభుత్వం పాడి ఆవుల సంరక్షణకై ఎన్నో కార్యక్రమాలను చేపట్టిందని, అందులో భాగంగా పాడి ఆవులు, గేదెలలో వచ్చే గాలికుంటు వ్యాధి నివారణకు ఉచిత టీకాలను వేస్తుందని వాటిని సద్వినియోగం చేసుకోవాలని ఆలేరు మండల పశు వైద్యాధికారిని డాక్టర్ చైతన్య ఉన్నారు. గాలికుంటు వ్యాధి నివారణలో భాగంగా



ఆలేరు మండలంలో గత మూడు రోజులుగా పాడి ఆవులకు ఉచిత టీకాల కార్యక్రమంలో భాగంగా మూడవరోజు ఆలేరు పట్టణం, తూర్పు గూడెం, కొలనుపాక గ్రామాలలోని 294 పాడి ఆవులకు టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో డాక్టర్ చైతన్య, డాక్టర్ నవీన్ రెడ్డి, వి ఎల్ వో శ్రీనివాస్, సిబ్బంది రమ, వరలక్ష్మి, నరసింహ, స్వామి, శ్రావణ్, సుధాకర్, శ్రీకాంత్, గోపి, కృష్ణ, అశోక్, రైతులు ఫిలిప్స్, బాలస్వామి, సిద్దులు, మల్లయ్య తదితరులు ఉన్నారు.

## రాచకొండ రామాలయం ట్రస్టు బోర్డు కు దరఖాస్తులు చేయండి



సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 17, (ప్రజాజ్యోతి) : యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం రాచకొండ గుట్టలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయాన్ని ట్రస్ట్ బోర్డు గా మార్పు చేయడానికి దరఖాస్తుల స్వీకరణ ప్రారంభించినట్లు మండల దేవాదాయ ధర్మాదాయ శాఖ ఇన్చార్జి కార్యనిర్వహణాధికారి చిట్టెడి వెంకటరెడ్డి గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. రాష్ట్ర ఎండోమెంట్ కమిషనర్ ఈ దేవాలయానికి ట్రస్టు బోర్డు ఏర్పాటు చేయడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. అందుకు అవసరమైన ఐదుగురు సభ్యులు ఎస్సీ ఎస్టీ బీసీ కులాలకు చెందిన వారు ఒక మహిళ దరఖాస్తులను రాష్ట్ర ఎండోమెంట్ కమిషనర్ కు లేదా డిప్యూటీ కమిషనర్ నల్లగొండకు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్చకుడు ఎక్స్ ఆఫీసియో సభ్యుడుగా వ్యవహరిస్తాడని తెలిపారు. ఈ రోజు నుంచి 20 రోజుల వరకు ప్రొఫార్మా ప్రకారం దరఖాస్తులను సమర్పించాలని సూచించారు.

## ఆర్పిలకు పెండింగ్ వేతనాలను చెల్లించాలి

భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి)



ఆరు నెలలుగా పెండింగ్లో ఉన్న వేతనాలను ఆర్పిలకు వెంటనే చెల్లించాలని సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు మంచాల మధు డిమాండ్ చేశారు. గురువారం రోజున అర్పిల సమావేశం రామసాని వసంత అధ్యక్షతన నిర్వహించగా సమావేశానికి మంచాల మధు హాజరై మాట్లాడుతూ ప్రస్తుతం ఆర్పీలకు తక్కువ వేతనం ఇస్తున్నారని నేడు పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలు ఆకాశాన్ని అంటడంతో వచ్చే వేతనం సరిపోనీ స్థితిలో అప్పుచేసి కుటుంబాన్ని పోషించవలసి వస్తుందని అనేక ఇబ్బందులు ఉన్నా తక్కువ వేతనంతో అర్పిలు పనిచేస్తూ ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం ఆర్పీలను గుర్తించి కనీస వేతనం అమలు చేసి ఈఎస్ఐ పిఎఫ్ సౌకర్యాలను కల్పించి పెండింగ్ వేతనాలను ఇవ్వాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పద్మ అనురాధ పద్మజ చంద్రిక చంద్రకళ సుజాత సురేఖ సంతోష రమ్య పాల్గొన్నారు.

## రాజాపేటలో ఘనంగా వాల్మీకి జయంతి

రాజాపేట, అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి )

రాజాపేట మండల ప్రజా పరిషత్ కార్యాలయం లో గురువారం వాల్మీకి జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఎం. పి. డి. ఓ. కే. నాగవేణి అధ్యక్షతన జరిగింది. ఈ కార్యక్రమంలో పర్యవేక్షకులు కార్యాలయ సిబ్బంది ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు. వాల్మీకి ఫొటోకు పూల మాల వేసి నివాళ్లు అర్పించారు.




# గోదావరి జలాలకు పూజలు చేసిన ఎమ్మెల్యే బిర్ల

యాదాద్రి భువనగిరి అక్టోబర్ 17(ప్రజా జ్యోతి)గుండాల మండలంలోని వస్తా కొండూరు గ్రామంలో బిక్కేరు వాగులో ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అండం సంజీవరెడ్డి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వీరసరపు యాదగిరి గౌడ్ లు బిక్కేరు వాగులో గోదావరి జలాలకు పూజలు నిర్వహించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆలేరు నియోజకవర్గానికి గోదావరి జలాలు తీసుకువచ్చిన ఘనత రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికే దక్కుతుందని అన్నారు ఈ ప్రాంతంలో ఆలేరు నియోజకవర్గంలో ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేస్తామని అందులో భాగంగా బిక్కేర్ వాగులో నీరు వదిలి ఈ ప్రాంత రైతులకు మేలు చేకూర్చామని అన్నారు గుండాల మండలం వెనుకబడిన మండలం కాబట్టి దీన్ని గత ప్రభుత్వం ఏనాడు పట్టించుకున్న పాపాన పోలేదు అన్నీ ఉన్న అల్లుడి నోట్లో శని ఉన్నట్టు గుండాల మండలాన్ని పట్టించుకున్న నాధుడే లేదు ఈరోజు బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి రావడం వలన గుండాల మండలాన్ని శస్యశ్యామలం చేయడానికి కంకణ భక్తుడై నవాబుపేట రిజర్వాయర్ నుండి కుంటలు చెరువులు నింపి గుండాల మండలాన్ని సస్యశ్యామలం చేస్తానని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ



నాయకులు వివిధ గ్రామాల నాయకులు పాల్గొనడం జరిగింది.

## మూడు నెలల్లో కాల్వ పనులు పూర్తి చేస్తే బీర్ల ఐలయ్య ఫోటోకు పాలాభిషేకం చేస్తాం : బిఆర్ఎస్

రాజపేట అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి )

రాజపేట మండలాన్ని, ఆలేరు నియోజకవర్గంలోని పలు గ్రామాలకు కాల్వల ద్వారా సాగునీరు అందించే 15వ, ప్యాకేజీ పనులు గత బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో



అప్పటి ఎమ్మెల్యే గొంగిడి సునీత దాదాపు పూర్తి చేయగా మిగిలిన కాల్వను మూడు నెలల్లో పూర్తి చేస్తానని అవసరమైతే సొంత డబ్బులు వెచ్చిస్తానని ప్రకటించిన ప్రస్తుత ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య హామీని నెరవేర్చినట్లయితే ఆయన చిత్రపటానికి పాలాభిషేకం చేస్తామని బిఆర్ఎస్ రాజపేట మండల పార్టీ అధ్యక్షులు సట్టు తిరుమలేష్ అన్నారు. రాజపేట మండల కేంద్రంలో బిఆరెస్ మండల పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వంలో కేసీఆర్ రైతులకు న్యాయం చేసే విషయంలో అపర భగీరథుని వలె సాగునీరు రావడం కోసం అనేక ప్రాజెక్టులను నిర్మించి వాటి ద్వారా సాగునీరు అందించారన్నారు.

ఆలేరు ప్రాంతానికి రాజపేట మండలంలోని కొంత భాగానికి నీరు రావాలంటే మల్లన్న సాగర్ నుంచి ఓటి ద్వారా 19 కిలోమీటర్ల మేర కాలువ తవ్వితే ఎలాంటి పంపింగ్ అవసరం లేకుండా డైరెక్ట్ గా నీళ్లు వస్తాయని మాజీ ప్రభుత్వ విప్ గొంగిడి సునీత, మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావు చెప్పడంతో మంత్రి వెంటనే అధికారులకు పిలుపు ఇచ్చారన్నారు. భూములు కోల్పోయే రైతులకు నష్టపరిహారం కూడా 12 కోట్ల నలభై లక్షలు మంజూరు చేసి రైతుల ఖాతాలో కూడా అప్పటి విప్ ఖాతాలలో వేయించారన్నారు. ఇంకా ఆరు కిలోమీటర్ల మేర కాల్వ పనులు పూర్తి అయితే రాజాపేట మండలం సస్యశ్యామలం అవుతుందని మాజీ ప్రభుత్వ విప్ ఈ మధ్య జరిగిన పత్రికా సమావేశంలో చెప్పడం జరిగిందన్నారు . దీనిని గమనించిన కాంగ్రెస్ మండల స్థాయి నాయకులు మాజీ విప్ సాంక్షన్ చేసినటువంటి కాలువను పరిశీలించి ప్రస్తుత ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కి కాల్వపరులు పూర్తి చేస్తే నీళ్లు వస్తాయని ఫోన్ సంభాషణలో చెప్పడం జరిగిందన్నారు. దీనికి సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే బిర్లా ఐలయ్య మూడు నెలల్లో సొంత నిధులతో కాల్వ తవిస్తానని మాట ఇచ్చాడని, ఈ మాటను రాజాపేట మండల టిఆర్ఎస్ పార్టీ పూర్తిగా స్వాగతిస్తు, సంతోషిస్తున్నామన్నారు. మూడు నెలల్లో కాలువ పనులు పూర్తి చేస్తే పాలాభిషేకం పట్టాభిషేకం చేస్తామని రైతు కళ్ళలో ఆనందం చూడడమే ఉద్దేశమని ఆయన అన్నారు.

## పోచంపల్లి ఆరోగ్య కేంద్రంను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కె. హనుమంత్ జడేంగే

**ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రసవాలను పెంచాలి**
**జాతీయ కార్యక్రమాలను క్రమం తప్పకుండా ప్రజలకు అందించే ఏర్పాటు చేయాలి**
**సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి**
**ఉద్యోగులందరూ సమయపాలన పాటించాలి**
**- జిల్లా కలెక్టర్ కె. హనుమంత్ జడేంగే**

భూదాన్ పోచంపల్లి, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి)

మండలంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను గురువారం రోజున యాదాద్రి



భువనగిరి జిల్లా కలెక్టర్ కె. హనుమంత్ జడేంగే ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మొత్తమును పర్యవేక్షించి, అన్ని రకాల రికార్డులను తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్ వెరిఫై చేశారు. మందుల నిల్వను సరి చూశారు. ఎక్స్పైరీ డేట్లను కూడా తనిఖీ చేశారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ



ఆరోగ్య కేంద్రంలో సాధారణ ప్రసవాలను పెంచాలని సూచించారు. జాతీయ కార్యక్రమాలను క్రమం తప్పకుండా ప్రజలకు అందించే ఏర్పాటు చేయాలని సూచించారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలన్నారు. ఉద్యోగులందరూ సమయపాలన పాటించాలని ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## బీర్ల ఫౌండేషన్ సౌజన్యంతో జిల్లా కబడ్డీ పోటీలు

ఆలేరు, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి): బిర్లా ఫౌండేషన్ సౌజన్యంతో ఈనెల 19న 68వ యాదాద్రి భువనగిరి జిల్లా స్థాయి పాఠశాలల అండర్ 17 బాల బాలికల (ఎస్ జి ఎఫ్) కబడ్డీ క్రీడోత్సవాలను నిర్వహిస్తున్నట్లు యాదాద్రి భువనగిరి జిల్లా పాఠశాలల క్రీడల సమైక్య కార్యదర్శి బెజ్జం బాలకిషన్ తెలిపారు. గురువారం ఆలేరు పట్టణంలోని జిల్లా పరిషత్ పాఠశాల క్రీడా మైదానాన్ని ఆయన పరిశీలించారు. క్రీడలలో పాల్గొనే జట్లు ఎంట్రీ దరఖాస్తులు 19 శనివారం ఉదయం 9 గంటలకు క్రీడామైదానంలో ఎవరు అందించాలని తెలిపారు. క్రీడలలో పాల్గొని క్రీడాకారులకు బీర్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో భోజన వసతి, విజేతలకు బహుమతులు అందించబడునని తెలిపారు. మరిన్ని వివరాలకు కార్యనిర్వాహక కార్యదర్శి పూల నాగయ్య, మొబైల్ నెంబరు 9848387964 కు సంప్రదించాలని తెలిపారు.



## బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలి

సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 17, (ప్రజాజ్యోతి) : వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాలని సంస్థాన్ నారాయణపురం వాల్మీకి సంఘం అధ్యక్షుడు బోయిన విద్యాకర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సూపర్



నారాయణపురం మండల కేంద్రంలోని వాల్మీకి సంఘంలో గురువారం మహర్షి వాల్మీకి జయంతిని నిర్వహించారు. మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బోయిన విద్యాకర్ మాట్లాడుతూ పలు రాష్ట్రాలలో ఇప్పటికే బోయలను ఎస్టీ జాబితాలో చేర్చాయని తెలిపారు. గత ఎన్నికల సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వాల్మీకి బోయలను ఎస్టీ జాబితాలో చేర్చుతామని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సంఘం మాజీ అధ్యక్షులు భూపని గణేష్, గుజ్జుల మునయ్య, నాయకులు సత్తయ్య, కిష్టం బాలయ్య, బోయిన వెంకటేశం, బోయిని సుధాకర్, కిస్టం దుర్గయ్య, గోపాల్, భూపాల్, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

## దళితులకు దళిత బంధు, సాగుభూమి అందించాలి

ఆలేరు, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి): దళితులకు మూడెకరాల సాగుభూమి, దళిత బంధు అందజేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆలేరు పట్టణంలోని నాయకుడు గుండె మల్లేష్ అధ్యక్షతన దళిత కుల పోరాట సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఆయన




మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని వర్గాలకు న్యాయం చేస్తానన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దళితులకు మూడు ఎకరాల సాగు భూమి, దళిత బంధు, పోడు భూములకు లావణ్య పట్టాలు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు తెడ్డు ఆంజనేయులు, గీరబోయిన అంజయ్య,దళిత నాయకులు దార బోధయ్య, యాద పాక కిష్టయ్య, లక్ష్మి, శ్రీనివాస్, ఉప్పలమ్మ, లక్ష్మి, బిక్షపతి తదితరులు ఉన్నారు.

## ఎస్ కే బడే సాబ్ పై చర్యలు తప్పవు

సంస్థాన్ నారాయణపురం, అక్టోబర్ 17, (ప్రజాజ్యోతి) : ఐ ఎన్ టి యు సి మునుగోడు నియోజకవర్గం అధ్యక్షునిగా చలామణి అవుతున్న ఎస్ కే బడే సాబ్ పై క్రమశిక్షణ చర్యలు తప్పవని ఐ ఎన్ టి సి సంస్థాన్ నారాయణపురం మండల అధ్యక్షుడు దవుల గణేష్, గ్రామ శాఖల అధ్యక్షులు జక్కలి శ్రీశైలం యాదవ్, నడికుడి లింగయ్య లు తెలిపారు. ఐ ఎన్ టి సి పేరుతో ఎస్ కే బడే సాబ్ చలామణి కావడం పట్ల జిల్లా రాష్ట్ర కమిటీలు అభ్యంతరం చేసినట్లుగా తెలిపారు. ఆయనపై చర్యలు తీసుకోనున్నట్లు వివరించారు.



## క్రీడలు స్నేహ భావాన్ని పెంపొందిస్తాయి

### ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి

హాలియా,అక్టోబర్18(ప్రజాజ్యోతి)

క్రీడలు స్నేహ భావాన్ని మానసిక ఉల్లాసాన్ని పెంపొందిస్తాయని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జైవీర్ రెడ్డి అన్నారు. గురువారం హాలియా మున్సిపాలిటీ లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మిర్యాలగూడ డివిజన్ స్థాయి 68వ స్కూల్ గేమ్స్ ఆఫ్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఎంపిక పోటీలను అట్టహాసంగా ప్రారంభించి మాట్లాడారు.విద్యార్థులు విద్యతోపాటు క్రీడలలో చక్కని ప్రతిభ కనబరిచి రాణించాలని సూచించారు.గ్రామీణ ప్రాంతాలకు చెందిన విద్యార్థులులో



దాగి ఉన్న చక్కటి నైపుణ్యాన్ని వెలికి తీసి జాతీయ స్థాయిలో రాణించేలా క్రీడాకారులును తయారు చేయాలని తెలిపారు.కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ యడవల్లి అనుపమ నరేందర్ రెడ్డి,మార్కెట్ కమిటీ చైర్మన్ తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు కుందూరు వెంకట్ రెడ్డి, మండల విద్యాధికారి గుండా కృష్ణమూర్తి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకునూరి నారాయణ గౌడ్,జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజా రమేష్ యాదవ్,6వ వార్డ్ కౌన్సిలర్ గౌని సుధారాణి,మార్కెట్ వైస్ చైర్మన్ కలసాని చంద్రశేఖర్,పీఈటీలు కోడుమూరు వెంకటరామ్ రెడ్డి, యడవల్లి రాంబాబు,కుతాటి మురళి,లెనిన్ బాబు,శోభారాణి తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టరేట్లో మహర్షి వాల్మీకి జయంతి

సూర్యాపేట కలెక్టరేట్,అక్టోబర్ 17(ప్రజాజ్యోతి): గురువారం జిల్లా కలెక్టరేట్లోని కలెక్టర్ సమావేశ మందిరంలో మహర్షి వాల్మీకి జయంతిని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ జిల్లా అదనపు కలెక్టర్ బిఎస్ లత తో కలిసి మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ వాల్మీకి జీవిత చరిత్ర తెలుసుకోవడం ద్వారా స్ఫూర్తిని పొంది వారి మార్గంలో పయనించడం ద్వారా అనుకున్న లక్ష్యాలను సాధించగలుగుతామన్నారు.వాల్మీకి రచించిన రామాయణంలో మనిషి నడవడి,మంచి చెడుల గురించి ఆనాడే తెలియజేసిన




వాల్మీకి అందరికీ స్ఫూర్తిదాయకమని,వారి స్ఫూర్తితో నేటి తరం ముందుకు వెళ్లాలని అన్నారు.మహనీయుల జయంతి,వర్ధంతి కార్యక్రమాలు జరిగే టప్పుడు వారి యొక్క జీవిత చరిత్రలను అందరికీ తెలిసే విధంగా కరపత్రాలు ముద్రించి అందరికి ఇవ్వాలని ముందురోజు అన్ని పత్రికలలో వారి చరిత్ర వచ్చినట్లయితే ఆస్ఫూర్తితో యువత ముందుకు వెళతారని కలెక్టర్ తెలిపారు.ఆనాడు మహనీయులు చేసిన పోరాటాలవల్లెనే మనం ఇప్పుడు ఆ ఫలితాలు అనుభవిస్తున్నామని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి అనసూయ,ఎస్సీ అభివృద్ధి అధికారి లత,డి ఆర్ డి ఓ అప్పారావు,ఎస్సీ కార్పొరేషన్ ఈడీ ఎల్ శ్రీనివాస్,వెనుకబడిన తరగతుల జిల్లా అధ్యక్షులు చలమల్ల నరసింహ,దాసరి వెంకన్న యాదవ్,కీర్తి వెంకటేశ్వర్లు,బైరు వెంకటకృష్ణ,జక్కుల రామచంద్ర యాదవ్,తన్నీరు వాసుదేవ్,సంఘ నాయకులు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల కమిటీలకు కాంగ్రెస్ శ్రేణులు సహాయ సహకారాలు అందించాలి

అనంతగిరి అక్టోబర్ 17( ప్రజా జ్యోతి)

ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలు అమలులో భాగంగా ఇందిరమ్మ ఇండ్ల కమిటీలకు కాంగ్రెస్ శ్రేణులు సహాయ సహకారాలు అందించాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ముస్కు శ్రీనివాస్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.



గురువారం కోదాడ పద్మావతి రెడ్డి నివాసంలో మండల స్థాయి కాంగ్రెస్ పార్టీ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి రాష్ట్ర పార్టీ ఆదేశం మేరకు మండలంలో అన్ని గ్రామాలలో ఇందిరమ్మ కమిటీలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. బలహీన వర్గాలకు పక్కా గృహాలు అందేలా కృషి చేయాలని అన్నారు. లబ్ధిదారుల ఎంపికలో పారదర్శకంగా ఉండాలని అక్రమాలకు తావు లేకుండా పార్టీ పేరును భంగం కలిగించ వద్దన్నారు. ఆయా గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లు పార్టీలతో సంబంధం లేకుండా అన్ని వర్గాల వారికి వచ్చేలాగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు సీనియర్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆలేరు తాసిల్దార్ ను సన్మానించిన టిడిపి నాయకులు

ఆలేరు, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి): ఆలేరు మండల తహసిల్దార్ ఎం అంజిరెడ్డిని ఆలేరు పట్టణ తెలుగుదేశం పార్టీ నాయకులు ఘనంగా



సన్మానించారు. గురువారం మండల తాసిల్దార్ కార్యాలయంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు రాచర్ల నర్సింలు తాసిల్దార్ అంజిరెడ్డికి శుభాకాంక్షలు తెలియజేస్తూ శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో టిఎన్ఎస్ రాష్ట్ర కార్యదర్శి భోగ సంతోష్, పట్టణ ప్రధాన కార్యదర్శి వడ్డేమాన్ వెంకటేష్, జిల్లా నాయకుడు వాసాల బిక్షపతి తదితరులున్నారు.

## రైల్వే స్టేషన్ సమీపంలో మైనర్ మృతదేహం లభ్యం

మిర్యాలగూడ, అక్టోబర్ 17,( ప్రజా జ్యోతి ): మిర్యాలగూడ రైల్వే స్టేషన్ సమీపంలో సిగ్నల్ బాక్స్ ల వద్ద పట్టాల పై గురువారం 18సంవత్సరాల మైనర్ మృతదేహం లభ్యమైనట్లు రైల్వే ఎస్ ఐ పవన్ కుమార్ రెడ్డి తెలిపారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం త్రిపురారం మండలం అల్వాలపాడ్ గ్రామానికి చెందిన చిర్ర శ్రవణ్ కుమార్ (18 ) రైల్వే స్టేషన్ సమీపంలో ట్రాక్ మీద రైలు ఢీకొని మృతి చెందాడు. మృతుడు హైదరాబాద్ లో ఇంటర్





చదువుతున్నాడు. పండుగ సెలవల కోసం ఇంటికి వచ్చిన శ్రావణ్ బధవారం హైదరాబాద్ కు వెళ్లేందుకు ఆతని తల్లిదండ్రులు మిర్యాలగూడ బస్టాండ్ లో దింపి వెళ్లారు. కాగా మరుసటి రోజు రైలు పట్టలపై శవమై కన్పించడంతో అతని తల్లిదండ్రులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సంఘటన స్థలంలో ఓ అమ్మాయి పేరుతో పాటు తన పేరు రాసిన చీటిని గుర్తించినట్లు పేర్కొన్నారు . మృతుని అత్మహత్యకు గల కారణాలు తెలియలేదని తెలిపారు. ఈ సంఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## కోమ్మాయిగూడెం రామన్నపేటఅంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ రద్దు గురించి. ఎమ్మార్వో కు వినతి పత్రం

రామన్నపేట అక్టోబర్ 17 ( ప్రజా జ్యోతి)
రామన్నపేట మండలం హాని కలిగించే కాలుష్య భరితమైన కంపెనీని పూర్తి వ్యతిరేకిస్తూ మా ధర్మసమాజ్ పార్టీ నుండి త్రీవమైన తీవ్రమైన నిరసన తెలుపుతూ ఆ కంపెనీని రద్దు చేయాలని కోరుతున్నాం. ఎందుకనగా దాని వలన ఏర్పడే విష వానికి వాయువుల వలమైన గాలి నీరు భూమి కాలుష్యం ఏర్పడుతుంది వాటి ద్వారా ప్రజలకు వివిధ రకాలైన శ్వాస గోస గర్భగోష మరియు అంగవైకల్యం వంటి అదే విధంగా



వ్యవసాయానికి సంబంధించి పంటల దిగుబడి తగ్గుదల ఏర్పడే అవకాశం ఉంది అదే విధంగా ధ్వని కాలుష్యం వలన ఈ చుట్టుపక్క ల ఉన్న గ్రామాలలోని మరియు పట్టణ కేంద్రంలో ఉన్న స్కూల్స్ మరియు హాస్పటల్ కి చాలా ఆరింతరాలు ఏర్పడే అవకాశం ఉంది కావున ఈనెల 23న ఏర్పాటు చేసే ప్రజాభిప్రాయం సేకరణను పూర్తిగా వ్యతిరేకిస్తూ అంబుజా ఆదానే కంపెనీని రద్దు చేయవలసిందిగా కోరుతున్నాం ధర్మ సమాజ్ పార్టీ దీనిని పూర్తిగా వ్యతిరేకిస్తుంది. ఈ కార్యక్రమంలో ధర్మ సమాజ పార్టీ జిల్లా అధ్యక్షుడు నల్ల నరేందర్ ,మండల అధ్యక్షుడు:బందెల అశోక్ ,గోవర్ధన్ మల్లేష్, నరేందర్, రవి, నవీన్ ,వెంకటేష్ ,తదితరులు పాల్గొన్నారు.

## మేనేజర్ వెంకట జయరాం

గరిడేపల్లి అక్టోబర్ 17(ప్రజా జ్యోతి):
ప్రతి ఒక్కరూ ఇన్సూరెన్స్ చేయించుకోవాలని గరిడేపల్లి ఎస్బిఐ శాఖ బ్యాంక్ మేనేజర్ వెంకట జయరాం అన్నారు. గురువారం గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామంలో జన్ సురక్ష యోజన కార్యక్రమంలో భాగంగా ఎస్బిఐ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్యతపై



నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో హుజూర్ నగర్ సిఎఫ్ఎల్ కౌన్సిలర్ పల్లి శ్రవణ్ కుమార్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంక్ ఖాతాలు లేని వారికి పిఎం జనధన్ యోజన క్రింద ఖాతాలు తెరుచుకోవాలని, అలాగే అకౌంట్ తీసుకున్న ప్రతీ ఒక్కరూ పిఎం జీవన్ జ్యోతి భీమా యోజన రూ. 436 లు, మరియు పిఎం సురక్ష భీమా యోజన కింద ఏడాదికి రూ. 20 కట్టి వీటి నుంచి వచ్చే లబ్ధి పొందాలన్నారు. ప్రతీ ఒక్కరూ తప్పకుండా ఇన్సూరెన్స్ చేయించుకొని బ్యాంకులలో అందించే పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. అనంతరం సెంట్రల్ ఫర్ ఫైనాన్షియల్ కౌన్సిలర్ పల్లి శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ మేము మీ దగ్గరికి వచ్చి ఖాతాలు లేని వారికి ఖాతాలు తెరచి,భీమా ప్లాన్స్ లేనివారికి భీమా ప్లాన్స్ చేపిస్తామని అన్నారు. అంతేకాకుండా 0-10 సంవత్సరాల లోపు ఆడపిల్లలందరికి సుకన్య సమృద్ధి యోజన కింద ఖాతాను ప్రారంభించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ ప్రేమలత,ఏఎల్ఓ భిక్షం,ఎస్బిఐ బీసీ పాయింట్ హేమ,గ్రామ ప్రజలు కుక్కడపు భిక్షం,అనంత్ రెడ్డి,రాంబాబు, వెంకటమ్మ,లలిత,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

### జాన్ పహాడ్ లో ఐకెపి ప్రారంభించిన ఎమ్మార్వో కరుణాకర్

పాలక వీడు, అక్టోబర్ 17 ( ప్రజా జ్యోతి):
సూర్యాపేట జిల్లా పాలక వీడు మండలంలో గురువారం రోజున జానపహాడ్ గ్రామంలో ఐకేపీ (వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ) ప్రారంభించిన పాలకీడు తహసీల్దార్ కరుణాకర్ ఈ కార్యక్రమం లో పాల్గొన్న మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఎన్ వి సుబ్బారావు



మాజీ జడ్పీటీసీ మోతిలాల్,కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బెల్లంకొండ నర్సింరావ్ మండల ఎ పి ఎం ఎ ఇ ఓ గోపి స్వయం సహాయక సంఘం సభ్యులు ఉమా, జ్యోతి, గ్రామ కార్యదర్శి వెంకట్, కాంగ్రెస్ నాయకులు శ్రీనివాసరావు, శ్రీకాంత్, చంటి,, మల్లేష్, రాంనర్సయ్య ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే సారు కొంచెం బాధలు పట్టించుకోండి

యాదాద్రి భువనగిరి అక్టోబర్ 17(ప్రజా జ్యోతి)
గుండాల, మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల పిల్లలు ఎమ్మెల్యేకి మా



బాధలు పట్టించుకోండి అంటూ వినతిపత్రం ఇవ్వడం జరిగింది. చినుకు పడితే చిత్తడిగా మారి పాఠశాలలో నడవలేని పరిస్థితి ఏర్పడుతుందని పాఠశాల విద్యార్థులు ఉపాధ్యాయ బృందం ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్పు బీర్ల ఐలయ్యకు పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని గురువారం మండల పర్యటనకు వచ్చిన ఎమ్మెల్యేకు వినతిపత్రం సమర్పించారు ఇటీవల కురుస్తున్న వర్షాలతో పాఠశాల ప్రాంతం మొత్తం చిత్తడిగా మారి నడవలేని పరిస్థితి ఏర్పడిందని గతంలో కూడా మా పాఠశాలలో మట్టి పోయించాలని ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చామని దీనికి తోడు దాదాపుగా 700 మంది విద్యార్థులు చదువుకుంటున్నారని



పాఠశాలలో వాటర్ ఫిల్టర్ పనిచేయడం లేదని వెంటనే వాటర్ ఫిల్టర్ ను ఏర్పాటు చేయాలని అట్లాగే ఆడుకోవడానికి ఆటస్థలం అనుకూలంగా లేదు అని స్థలంలో మట్టి పోస్తే క్రీడ మైదానం ఉపయోగకరంగా ఉంటుందని చెప్పడం జరిగింది కాబట్టి మా యందు మా స్కూలు యందు ప్రత్యేకమైన చర్య తీసుకుని మాకు కావాల్సిన మౌలిక వసతులు వెంటనే పరిష్కరించాలని కోరుతున్నాము ఈ కార్యక్రమంలో బడి పిల్లలు ఉపాధ్యాయ బృందం పాల్గొనడం జరిగింది.

# రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలి.

### సబ్ రిజిస్టర్ కార్యాలయాల్లో మౌలిక వసతులు కల్పించాలి.

### సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు పంతంగి వీరస్వామి గౌడ్.

సూర్యాపేట జిల్లా ప్రతినిధి అక్టోబర్ 17(ప్రజాజ్యోతి): హైడ్రాతో కుదేలైన రియల్ ఎస్టేట్ రంగాన్ని అభివృద్ధి చేసేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం కృషి చేయాలని సూర్యాపేట జిల్లా రియల్ ఎస్టేట్ వ్యాపార అసోసియేషన్ అధ్యక్షులు తెలంగాణ జై గౌడ సంక్షేమ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తెలంగాణ సామాజిక ఉద్యమకారుడు పంతంగి వీరస్వామి గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. హైడ్రా వల్ల రాష్ట్రవ్యాప్తంగా రియల్ ఎస్టేట్ రంగం చిన్నాభిన్నమైందని చెప్పారు. గ్రామపంచాయతీ పరిధిలో ఇంటి నెంబర్లు ఉన్నటువంటి ఇండ్లకు రిజిస్ట్రేషన్లు చేయడం లేదని,వెంటనే ప్రభుత్వం స్పందించి రిజిస్ట్రేషన్ చేసేలా మార్గదర్శకాలు విడుదల చేయాలని కోరారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలోని సబ్ రిజిస్టర్ కార్యాలయంలో నిత్యం కార్యాలయ పనుల నిమిత్తం వచ్చేటువంటి ప్రజలకు



మంచినీటి వసతి,కూర్చోవడానికి కుర్చీలు లేని పరిస్థితి ఉందన్నారు. వెంటనే స్పందించి ప్రభుత్వం నూతన బిల్డింగును నిర్మించడంతోపాటు మౌలిక వసతులు కల్పించి అందుబాటులోకి తేవాలని కోరారు. సూర్యాపేట జిల్లా కేంద్రంలో ఐటీ హబ్,ఇండస్ట్రియల్ పార్క్ పునరుద్ధరించి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కోరారు. దినదినాభివృద్ధి చెందుతున్న సూర్యాపేట లో రియల్ ఎస్టేట్ రంగం అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేయాలి అన్నారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట రియల్ ఎస్టేట్ పట్టణ అధ్యక్షుడు జలగం సత్యం గౌడ్ రియల్ ఎస్టేట్ జిల్లా గౌరవ సలహాదారుడు దేవత్ కిషన్ నాయక్ జిల్లా ప్రధాన కార్యదర్శి వెన్న శ్రీనివాస్ రెడ్డి జిల్లా కోశాధికారి పాల సైదులు పట్టణ కార్యదర్శి అయితగాని మల్లయ్య గౌడ్ సహాయ కార్యదర్శి ఆకుల మారయ్య గౌడ్ పట్టణ ఉపాధ్యక్షుడు బానోతు జానీ నాయక్ మందాడి గోవర్ధన్ గౌడ్ పట్టణ ఉపాధ్యక్షుడు ఖమ్మంపాటి అంజయ్య గౌడ్ రాపర్తి జానయ్య తదితరులు పాల్గొన్నారు.

# సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ రథం ఆవిర్భావ సభ

ఆలేరు, అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి):
అక్టోబర్ 17 రష్యా విప్లవం పురస్కరించుకొని ఆవిర్భవించిన సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ ప్రథమ ఆవిర్భావ సభ గురువారం ఆలేరు పట్టణంలోని ఆర్యవైశ్య భవనంలో కామ్రేడ్ పంగ రవి అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన పార్టీ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కోమటిరెడ్డి అనంతరెడ్డి మాట్లాడుతూ నేడు భారతదేశంలో విప్లవ సంస్థలు అనేక పేర్లతో కొనసాగుతున్నాయని, ఒక అవగాహనతో ఉన్న విప్లవ సంస్థలు ఒక గూటికి చేరుకోవాల్సిన అవసరం ఉందని, రెండవ ప్రపంచ యుద్ధం తర్వాత సామ్రాజ్యవాద శక్తుల మధ్య బలబలాలు మారాయని, వలసలుగా కొనసాగిన వ్యవస్థలు మారాయని అన్నారు. 1960-70 వ సంవత్సరంలో భారత దేశంలో సస్య విప్లవం, అన్ని రంగాలలో పెట్టుబడిదారి పద్ధతులను చూసి దేశం పెట్టుబడిదారీ దేశంగా మారిందని కొన్ని విప్లవ సంస్థలు తమ విప్లవబంధాన్ని మార్చుకున్నారని, విప్లవకారులుగా, విప్లవ సంస్థలుగా కొనసాగడానికి అనర్హులని పేర్కొన్నారు. నేడు దేశంలో సహజ ప్రకృతి సంపదను దోచుకెళ్లడానికి బహుళ జాతి కంపెనీలు వివిధ పేర్లతో ముందుకు వస్తున్నాయని, అందులో భాగంగానే ఆదివాసుల మీద కేంద్ర ప్రభుత్వం యుద్ధం ప్రకటించడం, ప్రభుత్వ చర్యలను ప్రజలు, ప్రజాస్వామ్యవాదులు ఖండించాలని, ఆదివాసి పోరాటాలకు మద్దతు ఇవ్వాలని పిలుపునిచ్చారు. దేశంలో బిజెపి ప్రభుత్వం, ఆర్ఎస్ఎస్ ఎజెండాను అమలు చేయడానికి లౌకిక రాజ్యాంగ స్థానంలో మనువాద హిందుత్వ రాజ్యాన్ని ఏర్పాటు చేయడానికి అన్ని రంగాలలో ఆర్ఎస్ఎస్ పరివారిక శక్తులను ఏర్పాటు చేస్తున్నారని అన్నారు. ఈ ప్రమాద ధోరణికి హిందూ పాసిజానికి వ్యతిరేకంగా విప్లవకార సంస్థలు ఒకటి కావాల్సిన అవసరం ఎంతైనా ఉందని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ భావిస్తుందని అన్నారు. ఇందు పాశుజానికి వ్యతిరేకంగా ప్రజలు ఐక్య పోరాటాలను నిర్మించాలని పిలుపునిచ్చారు. ఈ సభలో జిల్లా కార్యదర్శి పంగ రవి, ఐఎఫ్టియు రాష్ట్ర నాయకుడు జన్నె మల్లేష్, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ డివిజన్ కార్యదర్శి వస్పరి బాల మల్లేష్, ఏఐకేఎంఎస్ నాయకుడు కొత్తపేట చంద్రయ్య, పి ఓ డబ్ల్యు రాష్ట్ర కన్వీనర్ పంగ వరలక్ష్మి, పార్టీ నాయకులు జై మల్లేష్, జై రాజ్యం, పి లక్ష్మి నరసయ్య, పి సత్తిరెడ్డి, అయినా రాములు, ఎం గణేష్ తదితరులు ఉన్నారు



## గ్రామ మంచినీటి సహాయకులకు 2వ రోజు శిక్షణ శిబిరం


తుర్కపల్లి మండలం, అక్టోబర్ 17(ప్రజా జ్యోతి)
తుర్కపల్లి మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మిషన్ భగీరథ శాఖ ఆధ్వర్యంలో గ్రామ



మంచినీటి సహాయకులకు 2వ రోజు శిక్షణ శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆర్ డబ్ల్యు ఎస్ ఏఈఈ టి. అనంత్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం మిషన్ భగీరథ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో గ్రామ మంచినీటి సహాయకులకు నాలుగు రోజులపాటు శిక్షణ శిబిరాన్ని నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అందులో భాగంగా గురువారం ప్లంబర్ వర్క్స్ లపై శిక్షణను ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టి ఓ టి ట్రైనర్స్ శేఖర్, మిషన్ భగీరథ హెల్పర్స్ కనక శ్రీనివాస్, కొంతం నర్సింలు, సొన్నాయిల సత్తయ్య, చిలుక అంజయ్య, మండలంలోని అన్ని గ్రామాల మంచినీటి సహాయకులు పాల్గొన్నారు.

## తరగతి బోధనను పరిశీలించిన ఎంఈఓ

నడిగూడెం, అక్టోబర్ 17, ప్రజా జ్యోతి:
నడిగూడెం మండలంలోని సిరిపురం గ్రామంలో గల ఎంపీపీ ఎస్ హెచ్ డబ్ల్యు పాఠశాలను మండల విద్యాధికారి బి ఉపేందర్



రావుగురువారం సందర్శించారు. ఈ సందర్భంగా తరగతి గదిలో ఆంగ్లం బోధిస్తున్న ఉపాధ్యాయురాలు బోధన విధానాన్ని పరిశీలించారు. ఉపాధ్యాయులతో పాఠశాల ప్రగతి పై చర్చించి పాఠశాల రికార్డులను తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు,సిఆర్పి గోవర్ధన్, ఉపాధ్యాయులు సుజాత, వెంకన్న పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

## రామాపురం నుండి రత్నవరం వరకు రోడ్డు నిర్మించాలని రైతుల విజ్ఞప్తి

నడిగూడెం, అక్టోబర్ 17, ప్రజా జ్యోతి:
రెండు నెలల క్రితం కొమరబండ మేజర్ కాల్వ పూడికతీసి బురద మట్టిని రోడ్డు పై వేయడం తో ఆ రోడ్డు పై నిత్యం పొలాలకు వెళ్లే రైతులు ఆ బురద మట్టిలో నుండి వెళ్లలేక చుట్టూ తిరిగి రావడంతో ఎనిమిది కిలో మీటర్ల ప్రయాణం చేయాల్సి వస్తుందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మరి కొన్ని



రోజుల్లో వరి కోతలు ప్రారంభం కానున్న నేపద్యం లోఆ రోడ్డు గుండా ట్రాక్టర్లు, కోత మిషన్లు వెళ్ళలేని పరిస్థితి ఏర్పడిందని వారు వాపోతున్నారు. తక్షణమే సంబంధిత కాంట్రాక్టర్ స్పందించి రోడ్డు సమస్యను పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు. కోదాడ ఎమ్మెల్యే పద్మావతి డిఎంఎఫ్టి ద్వారా సుమారు నాలుగు లక్షల రూపాయలు మంజూరు చేయడం జరిగింది. ఈ బురద మట్టిని తొలగిస్తే వెంటనే పనులు ప్రారంభించవచ్చని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో రైతులు ఈద శ్రీనివాస్ రెడ్డి, మరెడ్డి పిచ్చిరెడ్డి, ఎనుగుల సైదయ్య, ఈద సూర్యనారాయణ రెడ్డి, రణబోతు రాంరెడ్డి, మందుల శ్రీను, బుచ్చయ్య,శ్రీనివాస రెడ్డి, వెంకట రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# మిర్యాలగూడ లో నకిలీ పురుగుల మందుల పట్టివేత

### తనిఖీ లు చేపట్టిన జిల్లా వ్యవసాయ అధికారి
### చర్యలు చేపట్టాలంటూ పోలీసులకు ఫిర్యాదు

మిర్యాలగూడ, అక్టోబర్ 17,( ప్రజాజ్యోతి ): పేరుగాంచిన కంపెనీల పేరు వినియోగిస్తూ నకిలీ పురుగు మందులు తయారుచేసి రైతులను నిలువునా దగా చేస్తున్న మిర్యాలగూడ మండలం లో యేచూరి శ్రీనివాస్



కు చెందిన ఫర్టిలైజర్స్, సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ షాప్ పై జిల్లా వ్యవసాయ శాఖ అధికారి జి శ్రావణ్ కుమార్, సిజెంటా కంపెనీ ప్రతినిధులు తనిఖీలు నిర్వహించారు.
ఈ సందర్భంగా 52,900 విలువైన పురుగుమందులను గుర్తించారు. ఈ విషయమై షాప్ యజమానిని ప్రశ్నించగా తను మధ్యవర్తులు రాజశేఖర్ రెడ్డి ద్వారా రమేష్ బాబు అనే డీలర్ వద్ద కొనుగోలు చేసినట్లు తెలిపారు. సదరు రమేష్ ను ప్రశ్నించగా మరో డీలర్ దామరచర్ల మండలం పీర్లపాలెం గ్రామానికి చెందిన ఆగ్రోస్ రైతు సేవా కేంద్రం నిర్వహిస్తున్న సజ్జలరాజిరెడ్డి పేరు చెప్పాడని, అతని ప్రశ్నించడంతో గుంటూరు కు చెందిన ధనావత్ రమేష్ అనే మధ్యవర్తి ద్వారా సరుకు సప్లై అవుతుందని తెలపడంతో ఈ అక్రమ తంతుపై పూర్తిస్థాయి



విచారణ జలపాలంటూ మండల వ్యవసాయ అధికారి సైదా నాయక్ వాడపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. నకిలీ పురుగు మందులు విక్రయిస్తున్న దుకాణ లైసెన్సును రద్దు చేస్తున్నట్లు జిల్లా వ్యవసాయ అధికారి శ్రవణ్ కుమార్ తెలిపారు. ఎవరైనా నకిలీ పురుగు మందులు, విత్తనాలు, ఎరువులు రైతులకు విక్రయించినట్లయితే షాప్ లైసెన్స్ రద్దు చేయడంతో పాటు, క్రిమినల్ కేసులు నమోదు చేసి చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఆయన వెంట మిర్యాలగూడ ఏడీఏ దేవ్ సింగ్,తదితరులు పాల్గొన్నారు.

## గౌడ సోదరులకు కాటమయ్య రక్షణ కవచాలను పంపిణీ చేసిన ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

ఆలేరు, అక్టోబర్ 17 (ప్రజాజ్యోతి): గౌడ సోదరులు వృత్తిలో భాగంగా తాటి చెట్టు ఎక్కుతున్న క్రమంలో ఆకస్మికంగా జరిగే ప్రమాదాలతో



మరణానికి, శాశ్వత అంగవైకల్యానికి గురి అవుతున్న వారికి రక్షణగా ప్రభుత్వం అందజేస్తున్న రక్షణ కవచం కిట్ ను అందించడం పట్ల సంతోషంగా ఉందని ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. గౌడ సోదరుల భద్రత కోసం ప్రభుత్వం రూపొందించిన ప్రత్యేక కిట్ అందజేసేందుకు గురువారం ఆలేరు పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గంలో 400 మంది గౌడ సోదరులకు ఎమ్మెల్యే అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ప్రత్యేకంగా తయారు చేసిన రక్షణ కవచం గౌడ సోదరుల కులదైవమైన కాటమయ్య రక్షగా పేరు పెట్టినట్లు తెలిపారు. ఈ కవచము ద్వారా గౌడ సోదరులకు దశలవారీగా ట్రైనింగ్ ఇస్తూ దశలవారీగా అందరికీ అందే విధంగా కృషి చేస్తామని, ఇది నిరంతరం జరిగే ప్రక్రియ అన్నారు. గౌడ సోదరులకు ప్రభుత్వ భూములలో ఈత, తాటి చెట్లను పెంచేందుకు ప్రభుత్వం ఆలోచిస్తుందని, ప్రతి గీత కార్మికుడికి గుర్తింపు కార్డుతో పాటు, 50 ఏళ్లు దాటిన గీతా కార్మికులకు పింఛన్లు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అడిషనల్ కలెక్టర్ పి బెన్ షాలోమ్, జిల్లా ఆర్డీవో





అమరేందర్,బిసి వెల్ఫేర్ అధికారి యాదయ్యఎక్సైజ్ సూపర్డెంట్ సైదులు, ఆలేర్ ఎక్సైజ్ సీఐ, మోత్కూరు ఎక్సైజ్ సీఐ, భువనగిరి సీఐ ఆలేరు మార్కెట్ కమిటీ చైర్మన్ చైతన్య రెడ్డి, నాయకులు మదర్ గౌడు, మహేందర్ గౌడ్, రాజు, గౌడ సంఘం నాయకులు, గీత కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మావిడాలలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం:

తిరుమలగిరి అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి) :
తిరుమలగిరి మండలం పరిధిలోని మామిడాల గ్రామం లో %×ఖ్రూ% ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తిరుమలగిరి మండల తహసిల్దార్ హరి ప్రసాద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులు పండించిన ప్రతి గింజను రాష్ట్ర ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది. సన్నాలకు 500 రూపాయల బోనసును రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుంది. రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రంలోని ధాన్యాన్ని అమ్ముకోవాలి దళారుల మాటలు నమ్మి రైతులు మోసపోవద్దు ధాన్యం కొనుగోలు కేంద్రంలో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం మద్దతు ధరను కల్పిస్తుంది. ధాన్యం కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు ఉంటే నేరుగా తమ దృష్టికి తీసుకురావాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు మండల ఎంపీడీవో లాజర్ ,ఎంపీఓ బిమ్ సి%శీ%గ్, మండల వ్యవసాయధికారి ఏవో నాగేశ్వర్ రావు, సి సి లు ఇద్దయ్యా , విజయ,సి ఎఫ్ బానోతు లక్ష్మణ్ నాయక్, సంఘ బంధం అధ్యక్షురాలు గజ్జి మమత, గ్రామ పార్టీ అధ్యక్షులు బంగారి లింగయ్య, గూగుల్ సుధాకర్, తదితరు నాయకులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## వాల్మీకి మహర్షి జీవిత చరిత్ర అందరికి ఆదర్శం

### గుండాల మండల ఎస్ ఐ సైదులు

యాదాద్రి భువనగిరి అక్టోబర్ 17(ప్రజా జ్యోతి) ఈ సందర్భంగా ఎస్ ఐ



సైదులు మాట్లాడుతూ ఒక సామాన్య వ్యక్తిగా పుట్టి వేటగాని వృత్తితో జీవితం గడిపి సప్తఋషుల బోధనల ద్వారా మహర్షి వాల్మీకి గా మారి అధ్భుతమైన రామాయణం గ్రంథాన్ని మనకు అందించిన మహనీయుడు వాల్మీకీ అని, వారి జీవితాన్ని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. కృషి ఉంటే మనుషులు ఋషులవుతారు మహా పురుషులవుతారు అనేదానికి వాల్మీకి మహర్షి జీవిత చరిత్ర నిలువెత్తు నిదర్శనం అని, ఏ వయసులో అయిన పట్టుదళతో పని చెస్తే విజయం సాధించవచ్చు అని నిరూపించారని ఈ సందర్భంగా కొనియాడారు.

## రైతు సంక్షేమం కోసం కృషి: నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం

నార్కట్ పల్లి అక్టోబర్ 17( ప్రజా జ్యోతి) రైతు సంక్షేమం కోసం ప్రభుత్వం కృషి చేస్తుందని నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం అన్నారు.



గురువారం మండల కేంద్రంలోని షా పల్లి, అక్కెనపల్లి, నక్కలపల్లి పల్లెపాడు, అమ్మనబోలు, చిన్న తుమ్మల గూడెం, తొండలవాయి, తిరుమలగిరి, మాండ్ర, బ్రాహ్మణ వెల్లంల గ్రామాలలోహ ఐకెపి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను నకిరేకల్ శాసనసభ్యులు వీరేశం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు దూదిమెట్ల సత్తయ్య యాదవ్, సట్టు సత్తయ్య, గాయం శ్యాంసుందర్ రెడ్డి, నేతగాని కృష్ణయ్య, పల్లె పహాడ్ మాజీ సర్పంచ్ సత్తెమ్మ, నార్కట్పల్లి పట్టణ ఎస్సై క్రాంతి యాదవ్, జేరిపోతుల భరత్ గౌడ్, సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం

నాంపల్లి,అక్టోబర్,17(ప్రజాజ్యోతి): మండలంలోని నేరళ్ళపల్లి గ్రామానికి చెందిన జేరిపోతుల లక్ష్మమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. విషయం



తెలుసుకున్న స్థానిక మాజీ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సయ్యద్ గఫార్ మృతురాలు కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. అనంతరం రూ. 10 వేలు ఆర్థిక సాయం అందజేశారు. అలాగే మృతురాలి కుటుంబ సభ్యులకు అండగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బచ్చనబోయిన రమేష్,మాద రమేష్, సత్తయ్య, మారయ్య పొన్నవోని నాగరాజు గునేబోయిన యాదయ్య, మల్లయ్య ,రాములు ,బచ్చనబోయిన కొండల్, సత్తయ్య, వంగూరి సైదులు,ఉడుత పర్వతాలు, ఎడ్ల వెంకన్న, శ్రీరాములు ,మేకల రాజు, పెద్దిరాజు పాల్గొన్నారు.

# ఎన్ఎంకే ఇతనాయిల్ ఫ్యాక్టరీని వెంటనే రద్దు చేయాలి...

### జిల్లా కమిటి సభ్యులు కారింగుల వెంకన్న....

మోతె అక్టోబర్ 17 ( ప్రజాజ్యోతి ): రావి పహాడ్ గ్రామంలో నిర్మిస్తున్న ఇథనాయిల్ ఫ్యాక్టరీ పనులు వెంటనే ఆపి తక్షణమే ఎంక్వయిరీ చేసి శాశ్వతంగా మూసివేయాలని మాస్ లైన్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశంలో సిపిఐ(ఎం.ఎల్ )పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కారింగుల వెంకన్న ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పార్టీ జిల్లా కమిటీ సభ్యులు కార్యంకన్న మాట్లాడుతూ.... ఎన్ఎంకే ఇతనైల్ ఫ్యాక్టరీని ఎలాంటి ప్రజాభిప్రాయ సేకరణ జరుపుకుంటా దొడ్డిదారిలో అనుమతులు తెచ్చుకుని విద్య ప్రాతిపదికన పనులు కొనసాగిస్తున్నారు. ఈ ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తయి పని కొనసాగితే చుట్టు పది కిలోమీటర్ల దూరంలో భూములు మొత్తం కాలుష్యమై ఎడారిగా మారే అవకాశం ఉంటుందన్నారు. నీరు, గాలి,కాలుష్యం అయితే శెట్టిగూడెం,రావిపహాడ్, కోట పహాడ్,సర్వారం బుర్కచర్ల,కూడలి, వాటిని ఆనుకొని ఉన్న కొన్ని తండాల ప్రజలు క్యాన్సర్ కిడ్నీ గుండె సంబంధిత వ్యాధులతో పాటు త్వరగా వ్యాపించే చర్మవ్యాధులు బ్రెయిన్ ట్యూమర్ లాంటివి రెండు సంవత్సరాల తర్వాత విస్తృతంగా వ్యాపిస్తాయి అన్నారు. దీనివల్ల ప్రజలు అనేక రోగాల బారిన పడి ప్రాణాపాయ స్థితి చేరుకొని తమ విలువైన ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంది కాబట్టి ప్రభుత్వం స్పందించి నిర్మాణాన్ని ఆపివేసి ఫ్యాక్టరీని రద్దు చేసే విధంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేనియెడల ఫ్యాక్టరీని రద్దు చేసే వరకు



మా పార్టీ ఆధ్వర్యంలో ఉద్యమాలను ఉధృతంగా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పిడిఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎర్ర అఖిల్ కుమార్, పార్టీ డివిజన్ నాయకులు పిలమర్తి లింగయ్య, చెరుకు ఎల్లయ్య, గ్రామ కార్యదర్శి గణేష్, మల్సూర్, పివైఎల్ నాయకులు శ్రీకాంత్ పాల్గొన్నారు.

## తిరుమలగిరి మున్సిపల్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే :

తిరుమలగిరి అక్టోబర్ 17 (ప్రజా జ్యోతి) తిరుమలగిరి మున్సిపల్ కేంద్రంలో పలు వార్డులలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు





శంకుస్థాపన చేసిన తుంగతుర్తి సాధన సభ్యులు మందుల సామెల్ తిరుమలగిరి మున్సిపాలిటీలో ఈ ఎల్ ఎస్ ఆర్ నిర్మాణం అమృత్ 2.%వా% ఆధ్వర్యంలో దాదాపు 8 కోట్ల నిదులతో త్రాగునీరు సరఫరా అభివృద్ధి పథకంలిటి యు ఎఫ్ ఐ డి సి నిధులతో సి సి రోడ్లలి టి నిధులతో ఆడిటోరియం భవనానికి రిటైనింగ్ వాల్లి మరియు లి వరదనీటి కాలువ నిర్మాణంలి ప్రారంభోత్సవ కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే సామెల్ మాట్లాడుతూ తాను తిరుమలగిరి మున్సిపాలిటీ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తూ ఈ తో ధికంగా నిధులను మంజూరు చేస్తానని చెప్పారు, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తో పాటు జిల్లా మంత్రుల సహకారంతో తిరుమలగిరి మున్సిపాలిటీని మోడల్ మున్సిపాలిటీగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని చెప్పారు ఇప్పటికే తాను మున్సిపాలిటీ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేశానని చెప్పారు ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ హరి ప్రసాద్ ఎంపీడీవో లాజర్ మున్సిపల్ కమిషనర్ బుచ్చిబాబు తిరుమలగిరి మున్సిపాలిటీ చైర్పర్సన్ చాగంటి అనసూయ రాములు మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు వై నరేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ దరావత్ జిమ్మిలాల్ మున్సిపల్ అధ్యక్షులు పేరాల వీరేష్ జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్ తిరుమణి యాదగిరి లక్ష్మయ్య తో పాటు వార్డు కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు

# విద్యాభివృద్ధికి కోమటిరెడ్డి ప్రతీక్ ఫౌండేషన్ కృషి.

**నల్గొండలోని బొట్టుగూడ ఉన్నత పాఠశాల పనులను పర్యవేక్షించిన రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డ**

**రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా బొట్టు గూడ పాఠశాల నిర్మాణం**

**పూర్తి స్థాయిడిజిటల్ తరగతులతో పాటు, ఏసి సౌకర్యం**

ప్రజా జోతి ప్రతినిధి/నల్లగొండ

విద్యాభివృద్ధికి కోమటిరెడ్డి ప్రతి ఫౌండేషన్ కృషి చేస్తుందని రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పారు. ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా 3 కోట్ల రూపాయలతో నిర్మిస్తున్న నల్గొండ జిల్లా కేంద్రంలోని బొట్టుగూడ ఉన్నత పాఠశాల నిర్మాణ పనులను గురువారం మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఏ ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలు లేనివిధంగా బొట్టుగూడ ప్రభుత్వ పాఠశాలనుతీర్చి దిద్దనున్నట్లు చెప్పారు ప్రతీక్ ఫౌండేషన్ ద్వారా నిర్మిస్తున్న ఈ పాఠశాల నిర్మాణ పనులకు మంత్రి కోమటిరెడ్డి ఇటీవలే శంకుస్థాపన చేశారు. ఇందులో భాగంగా ఇప్పటివరకే పాఠశాల బేస్మెంట్ పిల్లర్ పనులు పూర్తి కాగా, మంత్రి ఆ పనులను పర్యవేక్షించడమే కాకుండా, కాంట్రాక్టర్ కు,పాఠశాల హెడ్ మాస్టర్ కు పలు సూచనలు చేశారు.



బొట్టు గూడ ఉన్నత పాఠశాలను కార్పొరేట్ స్థాయికి మించి నిర్మాణం చేపట్టాలని ,అన్ని తరగతి గదులలో డిజిటల్ టీవీల ఏర్పాటు, ప్రత్యేకించి 9, 10 తరగతులకు ప్రత్యేక డిజిటల్ తరగతులు, శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేలా పాఠశాల నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. అన్ని తరగతుల విద్యార్థులకు స్పోకెన్ ఇంగ్లీష్ తో పాటు, స్పోర్ట్స్, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. పదవ తరగతి విద్యార్థులకు ప్రత్యేకించి ఆదనపు తరగతులను నిర్వహిస్తామని, పాఠశాలలో అన్ని గదులలో ఏసీతో పాటు, విద్యార్థులకు లిఫ్ట్ సౌకర్యం ఏర్పాటు చేయాలని ,పార్కింగ్, అలాగే అధునాతన టైల్స్, ఫ్లోరింగ్ ,ఎలక్ట్రికల్ లైటింగ్ వంటి పనులలో ఎలాంటి నాణ్యత లోపించకుండా నిర్మాణం చేపట్టాలని ఆదేశించారు. భవిష్యత్తులో అవసరమైతే మరో అంతస్తు నిర్మించేందుకు అవకాశం ఉండేలా నిర్మాణం ఉండాలని అన్నారు. పాఠశాలలో అన్ని రకాల సౌకర్యాలు ఏర్పాటు చేయాల్సిందిగా ఆయన అధికారులను , కాంట్రాక్టర్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రి వెంటనల్గొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి , మాజీ జెడ్పిటిసి లక్ష్మయ్య, గుమ్మల మోహన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

## ఆర్థిక సాయం అందజేత

నాంపల్లి,అక్టోబర్,17(ప్రజాజ్యోతి): మండలంలోని తుంగపాడు గ్రామానికి చెందిన బైరమోని లక్ష్మయ్య బుధవారం సాయంత్రం తుది శ్వాస విడిచారు.విషయం తెలుసుకున్న స్థానిక మాజీ సర్పంచ్ నేతళ్ళ కొండల్



యాదవ్,అలాగే స్థానిక నేతల రాజు మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యం కల్పించారు. అనంతరం కుటుంబ సభ్యులకు కొండల్ రూ.10వేలు, రాజు రూ. 5వేలు మృతుని కుటుంబ సభ్యులకు ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దండిగ అలివేలు నర్సింహా యాదవ్, మాజీ ఎంపీటీసీ కొమ్ము వెంకటయ్య, దండిగ కృష్ణయ్య, మాజీ చైర్మన్ పుల్కరం యాదయ్య, పాపయ్య, చిరణ్,నేతళ్ళ లింగయ్య,శంకర్ ,కసిరెడ్డి రఘు,నరేష్,నీల వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

## అన్న మృతదేహం తో తమ్ముడి ఇంటి ముందు ధర్నా

మిర్యాలగూడ, అక్టోబర్ 17,( ప్రజాజ్యోతి ):
మాడ్గులపల్లి మండలం నారాయణపురంలో దుండగుల చేతిలో హత్యకు గురైన కాకునూరి కొండయ్య ను తమ్ముడు కాకునూరి శ్రీను చంపించాడని



ఆరోపిస్తూ గురువారం కొండయ్య మృతుదేహన్ని శ్రీను ఇంటి ఎదుట ఉంచి కుటుంబసభ్యులు ,స్దానికులు కలిసి ధర్నా నిర్వహించారు. గురువారం కొండయ్య అంత్యక్రియాలు సందర్భంగా గ్రామానికి వచ్చిన బందువులు శ్రీను ఇంటి ముందు శవాన్ని ఉంచి ధర్నా చేపట్టారు.శ్రీను కొండయ్యల మధ్య భూతగదాలుండటం వలన సూఫారి ఇచ్చి హత్య చేయించా డని బంధువులు ఆవేదన వ్యక్తం చేశారు. నీ అన్న ను చంపింది నువ్వే నువ్వే అంత్యక్రియాలు చేసుకొ అని ఇంటి ముందు నినాదాలు చేస్తూ శవంతో నిరసన తో పాటు ఆందోళన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు అక్కడికి చేరుకొని సర్ది చెప్పడంతో బందువులు ఆందోళన ను విరమించారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కుమార్

అడ్డగూడూర్ అక్టోబర్16(ప్రజా జ్యోతి)
అడ్డగూడూర్ మాజీ సర్పంచ్ బాలేముల త్రివేణి భర్త దుర్గయ్య గారి తల్లి





ఐలమ్మ ఇటీవల మరణించడంతో వారి కుటుంబాన్ని పరామర్శించి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు గాదరి కిషోర్ కుమార్ అడ్డగూడూరు మండలం చిర్ర గూడూర్ గ్రామానికి చెందిన బి ఆర్ఎస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు శ్రీరాముల కనకయ్య ఇటీవల మరణించడం తో వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి ఆ కుటుంబాన్ని పరామర్శించారు ఇట్టి కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి శ్రీరాముల అయోధ్య జ్యోతి మాజీ ఎంపీపీ దర్శనాల అంజయ్య మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ చిప్పలపల్లి మహేందర్ నాథ్ టిఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి సత్యం గౌడ్ పిఎసిఎస్సి మాజీ అధ్యక్షులు పొన్నాల వెంకటేశ్వర్లు అదేవిధంగా మండల పార్టీ అధ్యక్షులు కొమ్మిడి ప్రభాకర్ రెడ్డి మరియు వివిధ గ్రామాల బి ఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కార్యకర్తలు పాల్గొన్నారు

## పాఠశాలకు ప్రహరి గోడ నిర్మించాలి..

నాంపల్లి,అక్టోబర్,17(ప్రజా జ్యోతి): మండలంలోని గట్లమల్లేపల్లి యుపిఎస్ పాఠశాలకు ప్రహరీ గోడను నిర్మించాలని డి.ఎస్.పి మండల అధ్యక్షుడు సుధాకర్ మహరాజ్ తెలిపారు.ఈ కార్యక్రమంలో భాగంగా డీఎస్సీ ఫలితాల్లో ఉపాధ్యాయులుగా ఉద్యోగం సాధించిన నాంపల్లి మండలం గట్లమల్లేపల్లి ప్రాథమిక పాఠశాలలో నూతంగా వచ్చిన గాదేపాక సైదులు నాగేందర్ లను



ధర్మ సమాజ్ పార్టీ నాయకులు సన్మానించడం జరిగింది. అలాగే స్కూల్ వున్న వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు.అదేవిధంగా పాఠశాలకి సమీపంలో వున్న చెరువు నీరు అంతా పాఠశాల ఆవరణంలోకి రావడం కారణంగా విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు. సీజనల్ వ్యాధులు వచ్చే అవకాశం ఉంటుంది. ప్రభుత్వం స్పందించి ప్రహరీ గోడకు నిధులు కేటాయించాలని సుధాకర్ మహారాజ్ కోరారు.ఈ కార్యక్రమంలో డి.ఎస్.పి నాయకులు చిరంజీవి మహారాజ్, నరేష్ యాదయ్య, వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్యాలయంలో వాల్మీకి జయంతి వేడుకలు

హాలియా,అక్టోబర్17(ప్రజా జ్యోతి) : హాలియా మున్సిపల్ కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ యం.రామదుర్గా రెడ్డి వాల్మీకి చిత్రపటానికి పూలమాలలు వేసి



నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సాధారణ కుటుంబంలో జన్మించిన వాల్మీకి, వేటగాడి వృత్తితో జీవితం గడుపుతూ సప్తఋషుల బోధన ద్వారా మహర్షి వాల్మీకిగా మారి రామాయణం గ్రంధాన్ని భారతీయులకు అందించిన మహానీయుడు మహర్షి వాల్మీకి అని కొనియాడారు. కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ అబ్దుల్ రషీద్,మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## రైతు శ్రేయస్సు కోసమే మార్కెట్ కమిటీ కృషి ..:మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యనారాయణ

నిడమానూరు, అక్టోబర్ 17,(ప్రజాజ్యోతి):
రైతు శ్రేయస్సు కోసమే మార్కెట్ కమిటీ కృషి చేస్తుందని నిడమానూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యనారాయణ అన్నారు.గురువారం స్థానిక మార్కెట్ కమిటీ కార్యాలయంలో కార్యదర్శి చందర్ రావు ఆధ్వర్యంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యనారాయణ బాధ్యత స్వీకరించారు . అనంతరం విలేకరులతో నిడమానూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యనారాయణ మాట్లాడుతూ రాబోయే మార్కెట్ సీజన్ ఖరీఫ్ సీజన్లో ధాన్యం సేకరణ, మార్కెట్ కమిటీ అభివృద్ధి పనులపై



చర్చించారు.అదేవిధంగా మార్కెట్ కమిటీలో పనిచేస్తున్న హమాలీలకు లైసెన్సులు జారీ చేసినట్లు పేర్కొన్నారు .అదేవిధంగా సీఎం రేవంత్ రెడ్డి రైతుల సంక్షేమమే పాలకవర్గం, మార్కెట్ కమిటీ ధ్యేయంగా పాలన సాగిస్తున్నారు. అదేవిధంగా ప్రభుత్వ ఆశయాలకు అనుగుణంగా మార్కెట్ కార్యవర్గం పని చేయాలన్నారు. దీంతో పాటు మార్కెట్ కమిటీ పరిధిలోని రైతుల సమస్యలు, వారికి అందించాల్సిన ప్రయోజనాలపై చర్చించారు. వీటిని ప్రతి రైతుకు లబ్ధిచేరేలా మార్కెట్ కమిటీ పాలకవర్గం, ప్రజాప్రతినిధులు కృషి చేయాలని నిడమానూరు మార్కెట్ కమిటీ చైర్మన్ అంకతి సత్యనారాయణ సూచించారు.వ్యవసాయ మార్కెట్లో నూతన పాలకవర్గం మొదటి సమావేశం సందర్భంగా పరిచయ కార్యక్రమం నిర్వహించినట్లు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ వ్యవసాయదారులకు, వ్యాపారులకు ,మార్కెట్ పాలక వర్గం మధ్యవర్తిగా వ్యవహరించి సమస్యలు లేకుండా చూడాలన్నారు. పంటలకు మద్దతు ధరలు అమలయ్యేలా చర్యలు తీసుకోవడంతోపాటు మార్కెట్ అభివృద్ధికి కృషి చేయాలన్నారు.గిట్టుబాటు ధర కల్పించేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి డబ్బులను నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమచేస్తామన్నారు. అదేవిధంగా వ్యవసాయదారులకు, వ్యాపారులకు ,మార్కెట్ పాలక వర్గం, మధ్యవర్తిగా వ్యవహరించి సమస్యలు లేకుండా చూడాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు పంటలకు మద్దతు ధరలతో పాటు బొనస్ రూ.500అమలయ్యేలా చర్యలు తీసుకోవడంతోపాటు మార్కెట్ అభివృద్ధికి కృషి చేయాలన్నారు.గిట్టుబాటు ధర కల్పించేందుకు ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి డబ్బులను నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమచేస్తామన్నారు. దొడ్డు,సన్నరకం ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని చెప్పడంతో హర్షం వ్యక్తంచేశారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ వైస్ చైర్మన్ బుసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి,పాలకవర్గం సభ్యులు మన్నెం శంకర్, పాల్వాయి చంద్రశేఖర్ రెడ్డి, మెండె వెంకటేశ్వర్లు, వంగాల అనిల్ కుమార్ రెడ్డి, సపావత్ శ్రీను,ఎండి యాకూబ్ అలీ, పొలగాని పరుశురాం,అనుముల మంజుల, కూరపాటి సైదులు,గంగుల గురువయ్య,రేపాల మధుసూదన్,బెలిదె అశోక్ లు , మార్కెట్ కమిటీ సిబ్బంది, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఉన్నంచిన్నవీరయ్య,మేరెడ్డివెంకటరమణ,శివ,తదితరులు, పాల్గొన్నారు.

## డీజే యజమానికి 30 వేల రూపాయల ఫైన్ :ఎస్సై చలికంటి నరేష్

గరిడేపల్లి అక్టోబర్ 27(ప్రజా జ్యోతి):
డీజే యజమానికి 30 వేల రూపాయల ఫైన్ వేసినట్లు ఎస్సై చలికంటి నరేష్ తెలిపారు.గత సోమవారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం కీతవారిగూడెం గ్రామంలో అనుమతులు లేకుండా డీజే నిర్వహించిన వ్యక్తిని పోలీసులు అరెస్టు చేసి కేసు నమోదు చేశారు. నెల రోజుల క్రితం అనుమతులు లేకుండా డీజే పెట్టబోమని తహాసిల్దార్ దగ్గర లక్ష రూపాయల పూచీకత్తుపై బైండోవర్ చేసిన తర్వాత కూడా డీజే నడపడం పై పోలీసులు ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆ వ్యక్తిని గురువారం తహసిల్దార్ బండ కవిత ముందు హాజరు పరచగా ఆమె డీజే యాజమానికి 30 వేల రూపాయల జరిమానా విధించారు.
ఎస్సై మాట్లాడుతూ ఇకపై మండలంలో ఎవరైనా సరే అనుమతులు లేకుండా డీజే నిర్వహిస్తే కేసులు నమోదు చేసి చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## ముదిమాణిక్యం మేజర్ కాలువలో వ్యక్తి మృతదేహం లభ్యం

నిడమనూరు, అక్టోబర్ 17(ప్రజాజ్యోతి): త్రిపురారం మండలం నీలాయిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని ఘంటారావు క్యాంపు వద్ద ముదిమాణిక్యం మేజర్ కాలువలో వ్యక్తి మృతదేహం లభ్యమైంది.



గురువారం త్రిపురారం పోలీసులు తెలిపిన వివరాల ప్రాకరం.. ఖమ్మంలోని సాయి గణేష్ నగర్ కు చెందిన కన్నెకంటి గోపి కిషోర్(57) మానసిక ఆరోగ్య పరిస్థితి సరిగా లేకపోవడంతో కుటుంబ సభ్యులు ఖమ్మంలో ఓ ఆస్పత్రిలో వైద్యం చేయించారు. అయినా ఆరోగ్య పరిస్థితి కుదురుకోకపోవడంతో కొద్ది రోజులు బయట తిరుగుతూ ఇంటికి వచ్చేవాడు. దీంతో ఈ నెల 12వ తేదీన ఇంటి నుంచి బయటకు వెళ్లిన గోపి కిషోర్ తిరిగి రాలేదు. గురువారం ఉదయం 7 గంటల సమయంలో త్రిపురారం మండలం నీలాయిగూడెం గ్రామ పంచాయతీ పరిధిలోని ఘంటారావు క్యాంపు పరిధిలో స్థానికులు మృతదేహాన్ని గుర్తించి పోలీసులకు సమాచారం అందించారు. పోలీసులు అక్కడికి చేరుకొని మృతదేహాన్ని కాలువ నుంచి బయటకు తీసి పోస్ట్ మార్టం నిమిత్తం మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి తరలించారు. మృతుని కుమారుడు హరిదీప్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ రెడ్డి కేసు నమోదు చేసుకొని ధర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## సుప్రీంకోర్టు తీర్పు పట్ల హర్షం :

నడిగూడెం, అక్టోబర్ 17, ప్రజా జ్యోతి:
వర్కింగ్ జర్నలిస్టులను వేధించిన కొట్టినా తిట్టినా 50,000 జరిమానా 5 జైలు శిక్ష విధిస్తూ సుప్రీంకోర్టు తీర్పు ప్రకటించడం పట్ల నడిగూడెం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు దున్నా శ్రీనివాస్ హర్షం ప్రకటించారు.



## కలెక్టరేట్ లో ఘనంగా వాల్మీకి జయంతి వేడుకలు.

ప్రజా జోతి ప్రతినిధి/నల్లగొండ
రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు మహర్షి వాల్మీకి జయంతి వేడుకలను



గురువారం నల్గొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు.స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ టి. పూర్ణచంద్ర, అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయన్ అమిత్,స్పెషల్ కలెక్టర్ నటరాజ్, జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశం మందిరంలో ఏర్పాటుచేసిన మహర్షి వాల్మీకి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా అధికారులు, నల్గొండ ఇంచార్జ్ ఆర్డీవో శ్రీదేవి, కలెక్టర్ కార్యాలయ ఏ ఓ మోతిలాల్ , కలెక్టర్ కార్యాలయ సిబ్బంది తదితరులు వాల్మీకి మహర్షి చిత్రపటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు.